https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

08, ఏప్రిల్, 2026

సంపుటి : 03

సంచిక : 180

పేజీలు : 10

వెల : 5.00


## తెలంగాణ ఆడిటింగ్ విభాగం దేశంలోనే నంబర్ వన్

### గుజరాత్ అధికారుల బృందంతో డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్,ఏప్రిల్ 07(తరంగాలు ప్రతినిధి):
ఆన్‌లైన్ ఆడిటింగ్‌లో అత్యుత్తమ ప్రమాణాలతో తెలంగాణ ఆడిటింగ్ విభాగం దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వరుసగా మూడుసార్లు రాష్ట్రం ఈ ర్యాంకును సాధించిందని తెలిపారు. ఈ విధానాన్ని పరిశీలించేందుకు రాష్ట్రానికి వచ్చిన గుజరాత్ ఆడిట్‌శాఖ ఉన్నతాధికారుల బృందం మంగళవారం సచివాలయంలో డిప్యూటీ సీఎంతో భేటీ అయింది.

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆడిటింగ్ విభాగంతో పాటు అన్ని వ్యవస్థలు అత్యంతబలంగా ఉన్నాయని గుజరాత్ బృందానికి వివరించారు.



## ఈ యేడు వర్షాలు అంతంత మాత్రమే


### సగటుకన్నా తక్కువ వర్షపాతం నమోదు

### వాతావరణ సంస్థ స్కైమెట్ వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్ 07(తరంగాలు ప్రతినిధి): భారత్‌లో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణ కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. నైరుతి రుతువ పనాలు కొనసాగే వర్షాకాలం రెండో భాగమైన జూన్-సెప్టెంబర్‌లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ వెల్లడించింది. నైరుతి రుతుపవనాల కాలంలో తొలకాలిక

మిగతా 2లో

## ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం



ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు

హర్మూజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు

మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్

2లో

## ప్రజా గొంతుక హరీష్ రావు ని నిర్బంధించడం అప్రజా స్వామీకం!



- ప్రజా ప్రభుత్వాన్ని భూ బకాసుర ప్రభుత్వంగా మార్చిన రేవంత్ రెడ్డి!
- ప్రభుత్వ ముసుగులో ప్రజల ఆస్తులను దండుకుంటున్న రేవంత్ రెడ్డి ముఠా పాలెం!
- మాజీ మంత్రి హరీష్ రావు గారు ప్రజల పక్షాన పోరాడితే అక్రమ అరెస్టులా!
- హరీష్ రావు గారి అరెస్టును మండల బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నాం!
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కాదు భూ దందాల ప్రభుత్వం!

చిన్నకోడూరు ఏప్రిల్ 07(తరంగాలు ప్రతినిధి): ప్రజాస్వామ్య పాలనలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు ని అరెస్టు చేయడాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామని మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు.
మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రజాకంటక ప్రభుత్వంగా మార్చాడని ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని భూ కబ్జాలకు పాల్పడుతూ యదేచ్ఛగా ప్రజల ఆస్తులను అమ్ముతున్నాడని మండిపడ్డారు.
ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న హరీష్ రావు పైన అక్రమ

మిగతా 2లో

## పాఠ్యాంశాలు నవీకరణ

- కాలేజీ విద్య రీ-ఓరియెంటేషన్
- ఉచిత ఇళ్ల స్థలాల పంపిణీ వేగవంతం కావాలి
- విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకూడదు
- ముఖ్యమంత్రి చంద్రబాబు
- అవేర్ 2.0 మొబైల్ యాప్ లాంఛ్ చేసిన సీఎం



అమరావతి,ఏప్రిల్ 07(తరంగాలు ప్రతినిధి):
ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పథకాలు, కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో

మిగతా 2లో



# కేరళ సీఎం పినరాయి విజయన్‌కు ప్రధాని మోదీ గాడ్‌ఫాదర్

- అందుకే బంగారం చోరీ, స్మగ్లింగ్ కేసుల్లో ఆయనకు రక్షణ
- మూడింట రెండొంతుల మెజారిటీతో యూడీఎఫ్ గెలవబోతోంది
- కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- ఆ రాష్ట్రంలో విజయాలన్నీ యూడీఎఫ్ ప్రభుత్వాల హయాంలోనే
- విజయన్ లేఖకు రేవంత్ ప్రత్యుత్తరం

హైదరాబాద్, ఏప్రిల్ 07(తరంగాలు ప్రతినిధి):

కేరళం సీఎం పినరాయి విజయన్‌కు ప్రధాని మోదీ గాడ్‌ఫాదర్ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకే శబరిమల బంగారం చోరీ, బంగారం స్మగ్లింగ్ కేసుల నుంచి విజయన్‌ను ప్రధాని మోదీ రక్షిస్తున్నారని ఆరోపించారు. దేశం కోసం జీవితాలు, ఆస్తులను త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని మాత్రం రకరకాల కేసులతో మోదీ ప్రభుత్వం వేధిస్తోందన్నారు. కేజ్రీవాల్ సహా అనేక మంది ప్రతపక్ష నేతలపై ఈడీ కేసులు నమోదు చేసి అరెస్టు చేసిన మోదీ సర్కారు.. బంగారం చోరీ, స్మగ్లింగ్ కేసుల్లో విజయన్ జోలికి ఎందుకు రావడంలేదని ప్రశ్నించారు. మోదీ, విజయన్ మధ్య ఉన్న అవగాహన వల్లే ఆయనపై కేసులు, అరెస్టులు లేవన్నారు. వారిద్దరి మధ్య ఉన్న బంధాన్ని అర్థం చేసుకున్న కేరళం ప్రజలు.. సరైన నిర్ణయం తీసుకుంటారని, ఈసారి రాష్ట్రంలో మార్పు తథ్యమని అన్నారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కోవలం, మావెలికర, పతానాపురం రోడ్‌షోల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. విజయన్ తనకు ఓ లేఖ రాసారని, అయితే అందులో తెలంగాణకు సంబంధించి 2014-23 మధ్య విషయాలను ప్రస్తావించారని తెలిపారు. ఆ కాలంలో విజయన్ సన్నిహిత మిత్రుడు కేసీఆర్.. తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తు చేశారు. విజయన్ లేఖలో పేర్కొన్నట్లుగా.. తప్పులు జరిగినందుకే తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను మార్చేశారని, ఇప్పుడు కేరళం ప్రజలు కూడా విజయన్‌ను మార్చేస్తారని వ్యాఖ్యానించారు. కేరళంలో పంచాయతీరాజ్ వ్యవస్థ విజయం సాధించిందని, అయితే ఈ ఘనత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కరుణాకరన్, ఊమెన్ చాందీదని అన్నారు. ఎక్కడైనా మంచి జరిగితే కచ్చితంగా అభినందిస్తామని, వైఫల్యాలను ఎత్తి చూపుతామని స్పష్టం చేశారు. తాను పినరాయి విజయన్ హయాంలోని వైఫల్యాలను ఎత్తి చూపానన్నారు. 120 నెలల విజయన్ పాలన కాలం.. వైఫల్యాలకు ప్రతీకగా నిలిచిందని ఆరోపించారు. ఇక ఆయన వైదొలిగే సమయం ఆసన్నమైందన్నారు.

### వృద్ధులు, చిన్నపిల్లలే కనిపిస్తున్నారు..

కేరళం ఎన్నికల్లో మూడింట రెండొంతుల మెజారిటీతో యూడీఎఫ్ గెలవబోతోందని, గెలిచిన తర్వాత ఊమెన్ చాందీ తరహా పాలనను అందిస్తామని చెప్పారు. కేరళంలో సరైన అవకాశాలు లేకపోవడం వల్లనే యువత.. ఉపాధి కోసం

# కేరళ సీఎం పినరాయి విజయన్‌కు ప్రధాని మోదీ గాడ్‌ఫాదర్

(మొదటి పేజీ (తరువాయి)

విదేశాలకు వెళ్లారని, ప్రస్తుతం వృద్ధులు, చిన్నపిల్లలే కనిపిస్తున్నారన్నాని, ఇది దురదృష్టకరమని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యావంతులు, నైపుణ్యం ఉన్న యువత విదేశాలకు వెళ్లడం సరికాదని, వారు ఇక్కడికి తిరిగి వచ్చి ఉపాధి పొందేలా చూస్తామని తెలిపారు. తెలంగాణలో మాదిరిగానే అభివృద్ధి మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ నియామకాలు, స్వీయ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం వంటివి కేరళంలో అమలు చేస్తామన్నారు. తెలంగాణలో తాము 67 వేల ఉద్యోగాలు ఇచ్చామని, 25 లక్షల రైతు కుటుంబాలకు చెందిన రూ.20,670 కోట్ల రుణమాఫీ చేశామని, 4 లక్షల ఇందిరమ్మ ఇళు మంజూరు చేశామని, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. "పినరాయి విజయన్‌తో పాటు కేరళ కమ్యూనిస్టు నాయకులను తెలంగాణకు ఆహ్వానిస్తున్నా.. వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు మేం చేస్తాం. తెలంగాణలోని ఏ మూలకైనా వెళ్లి మేం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారు పరిశీలించవచ్చు" అని రేవంత్ సవాల్ విసిరారు. కేరళంలో ప్రచారం ముగించుకొని మంగళవారం రాత్రి తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

**మీ ప్రభుత్వం స్వచ్ఛమైనదే అయితే..**

కేరళంలో పినరాయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం స్వచ్ఛమైనదే అయితే.. బంగారం స్మగ్లింగ్ కేసు ఇంకా అపరిష్కృతంగానే ఎందుకు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ కేసులో సీఎంవో ఉన్నతాధికారులు, కీలకమైన వ్యక్తులకు సంబంధాలున్నట్లుగా డాక్యుమెంట్లతో సహా నిరూపితమైందని పేర్కొన్నారు. శబరిమల అయ్యప్ప ఆలయం నుంచి 4.5 కిలోల బంగారం అక్రమ తరలింపు ఆరోపణలపై సీఎం విజయన్ ఎందుకు జవాబు చెప్పడం లేదని నిలదీశారు. కేరళం రాష్ట్రం ఇప్పటిదాకా సాధించిన విజయాలన్నీ యూడీఎఫ్ ప్రభుత్వాల పనితీరు ఫలితమేనన్నారు. గడిచిన పదేళ్ల ఎల్డీఎఫ్ ప్రభుత్వ హయాంలో ఏం చేశారన్నది కేరళ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సీఎంతో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదంటూ కేరళ సీఎం పినరాయి విజయన్ రాసిన లేఖకు రేవంత్‌రెడ్డి ఈ మేరకు ప్రత్యుత్తరం రాశారు. తెలంగాణ



రాష్ట్రానికి సంబంధించి నీతి ఆయోగ్ ఎస్డీజీ సూచిక 2023-24ను విజయన్ ఉదహరిస్తున్నారని, అయితే అది పదేళ్ల బీఆర్ఎస్, బీజేపీ దుష్పరిపాలన చివరి దశ అని పేర్కొన్నారు. గడిచిన 28 నెలల ప్రజాప్రభుత్వ పనితీరు ఆధారంగా తమను అంచనా వేయాలని విజయన్‌కు సూచించారు. 2024-25లో తెలంగాణ జీఎస్డీపీ రూ.16.12 లక్షల కోట్లుగా నమోదైందని, ఇది 10.7 శాతం వృద్ధి రేటుతో జాతీయ సగటు 9.9 శాతం కంటే ఎక్కువ అని తెలిపారు. తెలంగాణ తలసరి ఆదాయం రూ.3.87 లక్షలకు చేరుకుందని, దేశంలోనే ముందు స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఆర్‌బీఐ హ్యాండ్‌బుక్ 2024-25 గణాంకాల ప్రకారం కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళం రాష్ట్రాలను తెలంగాణ అధిగమించిందని తెలిపారు

## ఆంధ్రజ్యోతి కథనాలు సరికాదు

బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిపి మావిగాన్ అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారని అన్నారు. రాజధాని పరిధిలో వీటిని తీసుకురమ్మని తాము అంటున్నామని.. ఇందులో తప్పు ఏం ఉందని చెప్పారు. తమ నాయకుడు అభిప్రాయాన్ని తాము గౌరవిస్తున్నామన్నారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని...అక్కడ దోపిడీకి మాత్రమే తాము వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. కూటమి కృషితోనే భోగాపురం వచ్చిందని ఒప్పు కొంటున్నానని అన్నారు. తాము ఈ ఎయిర్‌పోర్టుకి అన్ని అనుమతులు తెచ్చామని..కానీ ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌కి దారి లేదని ప్రస్తావించారు. అందుకే తాము భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దారేదని అడుగుతున్నామన్నారు. రుషికొండ భవనాలు తమ కోసం ఉంచుతున్నారేమోనని అన్నారు. ఏపీలో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని చెప్పారు. మహిళలు రోజుకోకరు హత్యకు గురవుతున్నారని, వారిపై అత్యాచారాలు జరుగుతున్నాయని బొత్స సత్యనారాయణ ఆరోపించారు.

## రేవంత్ సవాల్‌ను తిప్పికొట్టిన పినరయ్

తిరువనంతపురం,ఏప్రిల్7 తనతో చర్చకు రావాలన్న సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ తిప్పికొట్టారు. ఆయనతో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదన్నారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణలో పార్టీలు ఉన్నాయని, ఆయన ప్రభుత్వ పనితీరుపై అక్కడి ప్రజలే తీర్పునివ్వాలని వ్యాఖ్యానించారు. తమ పార్టీ నేతలు అక్కడ రేవంత్ వ్యవహారంపై మాట్లాడుతారని అన్నారు. నీతి ఆయోగ్ 2023-24 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీలో కేరళ తొలి స్థానంలో ఉందని పినరయి విజయన్ అంటున్నారని, ఇది కేరళలో ఏడు దశాబ్దాల ప్రభుత్వాలన్నింటి కృషి అని సోమవారం సీఎం రేవంత్ పేర్కొన్న సంగతి తెలిసిందే. అందులో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూడా ఉందని గుర్తించాలన్నారు. అందరి కష్టాన్నీ సొంత ఖాతాలో వేసుకోవడం సరికాదని హితవు పలికారు. ఈ అంశంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని, చర్చకు రావాలని పినరయి విజయన్‌కు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ కేరళ సీఎం పినరయి విజయన్ రాసిన లేఖపై సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పందించారు. కేరళ ప్రభుత్వ పనితీరుపై తన విమర్శలను ఎంతో గౌరవప్రదంగా, హుందాగా వ్యక్తం చేశానని అన్నారు. విజయన్ మాత్రం తక్కువ స్థాయి భాషను ఉపయోగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. .

మా ప్రభుత్వం 28 నెలలు పూర్తి చేసుకుంది. 2024-25లో తెలంగాణ జీఎస్డీపీ రూ.16.12 లక్షల కోట్లుగా ఉండి.. శాతం కంటే ఎక్కువ. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళలను అధిగమించి భారత్‌లోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

## ఈ యేడు వర్షాలు అంతంత మాత్రమే

సగటున 868.6 మిల్లీమీటర్లు కాగా, అందులో 94 శాతం వర్షాలు మాత్రమే పడే అవకాశాలున్నాయని తెలిపింది. 2026 వర్షాకాలం సీజన్‌లో నమోదయ్యే వర్షపాతం అంచనాలను భారత వాతావరణ శాఖ వచ్చే వారంలో విడుదల చేయనుంది. భారత్‌లో ఏడాదిలో నమోదయ్యే వర్షపాతంలో దాదాపు 70 శాతం వరకూ నైరుతి రుతుపవనాల వల్లే సాధ్యమవుతుంటుంది. నైరుతి రుతుపవనాలు జూన్ నుంచి సెప్టెంబర్ వరకూ వరి, పత్తి, చెరుకు సహా ఖరీఫ్ పంటల సాగుకు కీలకమవుతాయి. సాధారణంగా జూన్ 1 లేదా మొదటి వారంలో కేరళను రుతుపవనాలు తాకి, జూలై 15 నాటికి ఉత్తరాది సహా దేశమంతటా విస్తరిస్తాయి. కాగా, అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకూ వచ్చే ఈశాన్య రుతుపవనాలు స్వల్పకాలికమే అయినా అగ్నేయ భారతదేశానికి, ముఖ్యంగా తమిళనాడు, ఆంధప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు ఈ వర్షాలు కీలకం. శీతాకాలంలో మధ్యధరా ప్రాంతం నుంచి వచ్చే అల్పపీడన వ్యవస్థల కారణంగా తేలిక పాటి నుంచి భారీ వర్షాలు, మంచు కురియడానికి కారణమవుతుంటాయి. అయితే ఈ వర్షాలు ఉత్తరభారతదేశంలో కీలకమైన రబీ పంటలు, ముఖ్యంగా గోధుమలకు చాలా ఉపయోగకరం.

## ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం



వాషింగ్టన్,ఏప్రిల్7 అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లోని పౌర, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే.. అంతర్జాతీయ నేరంగా పరిగణిస్తామని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ హెచ్చరించినప్పటికీ అమెరికా దాడులు కొనసాగిస్తోంది.ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్ లో ఉన్న దాదాపు 50 లక్ష్యాలపై తమ దళాలు దాడులు జరిపినట్లు అమెరికా వెల్లడించింది. అక్కడి రక్షణ వ్యవస్థలపై కూడా దాడులు చేసినట్లు తెలిపింది. ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి మెరైన్‌లతో ఆపరేషన్ చేపట్టడానికి అగ్రరాజ్యం యోచిస్తున్నట్లు సమాచారం. ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లోనూ అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ స్పందించింది. ఈ రాత్రికి ఇరాన్ నాగరికత తుడిచి పెట్టుకోబోతోందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టింది. అమెరికా, దాని మిత్రదేశాలే పురాతన నాగరికత కలిగిన ఇరాన్ నుంచి మరిచిపోలేని దెబ్బను రుచి చూస్తారంటూ పేర్కొంది. ఈ మేరకు దక్షిణ ఆఫ్రికాలోని ఇరాన్ ఎంబసీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.

## ఆటోల ఎల్పీజీకి కొరత రాకూడదు

హైదరాబాద్,ఏప్రిల్7 ఆటో ఎల్పీజీ తెప్పించి బంకుల్లో ఎక్కడా కొరత లేకుండా చూడాలని కంపెనీలకు తెలంగాణ పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గత వారం రోజులుగా కంపెనీలు మంచి పనితీరు కనబరిచాయని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆటో ఎల్పీజీ సరఫరా చేసే ప్రైవేట్ మార్కెటింగ్ కంపెనీలతో కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. గత వారం రోజుల్లో మొత్తం 363 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్పీజీని తెప్పించి సరఫరా చేశారని వివరించారు. మూతపడిన 17 బంకులను మళ్లీ తెరిపించారని పేర్కొన్నారు. గ్యాస్ సరఫరాను పెంచి, మూతపడిన బంకులను మళ్లీ తెరిపించడంలో సూపర్ గ్యాస్ (÷ూబూ।స ఉజీబ), గో గ్యాస్ (ఉనీ ఉజీబ), టోటల్ ఎనర్జీస్ (÷ునీబిజీ ఇని।సణతి।బ), ప్రైమ్ ఫ్యూయల్ (ఖసతిప। ఈబీ।) కంపెనీలు చేసిన కృషిని ఈ సందర్భంగా కమిషనర్ అభినందనలు తెలిపారు. పని తీరు ఏ మాత్రం మెరుగు పరుచుకోని పలు కంపెనీల పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆటో ఎల్పీజీని అధికంగా తెప్పించి, బంకులన్నింటిలో సరఫరా చేయాలని కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతినకుండా ఉండాలంటే ఆటో ఎల్పీజీ సరఫరా ఆగకుండా చూడాలని ఆయిల్ కంపెనీలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆటో గ్యాస్ కొరత రాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టామన్నారు.

## ప్రజా గొంతుక హరీష్ రావు ని నిర్బంధించడం అప్రజా స్వామీకం!

కేసులు బనాయిస్తూ నిర్బంధించిగొంతు నొక్కాలని చూస్తున్నారని అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న హరీష్ రావుని నిర్బంధాలు, కేసులు నిలువరించలేవని అన్నారు.తెలంగాణ ప్రజలకు రైతులకు అనుకూలంగా నూతనంగా మార్కెట్లు ఏర్పాట్లు చేయాల్సి ఉండగా రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించకుండా మార్కెట్ భూములను చెరువుకుంటలా సికం భూములను కబ్జాలు చేస్తూ అమ్ముకోవడం అత్యంత దారుణమని ఇలాంటి భూ బకాసుర ప్రభుత్వాన్ని చరిత్రలో చూడలేదని ఇక చూడబోమని అది రేవంత్ రెడ్డి ప్రభుత్వమే మొదటిది చివరిదని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ములకల కనకరాజు, కీసరి పాపయ్య, కాముని ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి, కాల్వ ఏల్లయ్య, పంపరి కనకయ్య, రాజశేఖర్ రెడ్డి, బాబు తదితరులు ఉన్నారు.

## పాఠ్యాంశాలు నవీకరణ

ఎలాంటి జాప్యమూ జరగకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంగళవారం ఆర్టీజీస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నాం. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయలి. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షలకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలి. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఎక్కడా ఆలస్యం కాకూడదు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నాం. లబ్దిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ఇది కొనసాగాలి. ఇళ్ల నిర్మాణంతోపాటు ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలి. సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాలు కోరినట్టు సర్వేలో తేలింది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఇళ్ల నిర్మాణాన్ని ఎంత వేగంగా చేపడుతున్నారో ఇళ్ల స్థలాల పంపిణీని కూడా అదే స్థాయిలో చేపట్టేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. ఇక వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నాం. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని వదులుకుంటున్నాం. రీచుల వద్ద, స్టాక్ యార్డుల వద్ద రవాణ పేరుతో కానీ, ఇతర పేర్లతో ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదు. దీనిపై పటిష్ట నిఘా పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## మొక్క కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఖమ్మం,ఏప్రిల్7 కూసుమంచి మండలంలోని జీర్ల చెరువులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రఘురాంరెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి రైతు నుంచి మొక్కజొన్నను కొనుగోలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. చేగుమ్మ సహకార సంఘం పరిధిలోని పలు గ్రామాల్లో ఉప కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోళ్లను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సొంత బంధువుల ఘాతకుం

### బంగారం కోసం వృద్దురాలి హత్య

విజయనగరం,ఏప్రిల్7: బంగారానికి ఆశపడి సొంత బంధువులే ఓ వృద్ధురాలిని చంపి చెరువులో పాతిపెట్టిన ఘటన పోలీసుల దర్యాప్తులో వెలుగుచూసింది. మంగళవారం స్థానిక వివరాల మేరకు .. చీపురుపల్లి మండలం గొల్లపాలెం గ్రామంలో గొర్లె చిన్నప్పమ్మ (65) ను అదే గ్రామానికి చెందిన ఆమె మేనల్లుడు వరుసైన ఎజ్జుపొరపు రమణ, చందక రమణ అనే ఇద్దరు వ్యక్తులు కలిసి ఆమె బంగారానికి ఆశపడి చంపేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 23వ తేదీన వృద్ధురాలిని గొల్లపాలెం గ్రామానికి సమీపంలో గల ఒక చెరువులో పాతిపెట్టారు. దీంతో మృతురాలి అల్లుడు రెడ్డి పాపునాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసును ఛేదించారు. ఈ క్రమంలో స్థానిక పోలీసులతోపాటు విజయనగరం, విశాఖపట్నం నుండి ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ టీంలు, క్లూస్ టీంలు డి.ఎస్.పి ఎస్ రాఘవులు, సీఐ శంకర్రావుల ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ తవ్వించూడగా వృద్ధురాలి మృతదేహం కనిపించింది. ఈ సంఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

## మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తత

ఇంఫాల్,ఏప్రిల్7:మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. బిష్ణుపూర్‌జిల్లాలో నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ చెలరేగినట్లు అధికారులు మంగళవారం తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున మొయిరాంగ్ ట్రోంగ్లాబి ప్రాంతంలో ఒక నివాసంపై అనుమానిత వ్యక్తులు జరిపిన బాంబుదాడిలో ఐదేళ్ల బాలుడు, ఆరు నెలల చిన్నారి మరణించగా, తల్లికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనపై ఆగ్రహించిన గ్రామస్తులు ఇంఫాల్ సహా పలు ప్రాంతాల్లో ఆందోళన చేపట్టారు. రహదారులను దిగ్బంధించారు. ఈ ప్రాంతంలో పెట్రోల్ బంక్ సమీపంలోని రెండు ఆయిల్ ట్యాంకర్స్, ట్రక్‌కు నిప్పటించారు. మోయిరాంగ్ పోలీస్ స్టేషన్ సహా ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్ జిల్లాల్లో టైర్లను తగుల బెట్టి నిరసన వ్యక్తం చేశారు. ట్రోంగ్లాయోబికి సుమారు 200 మీటర్ల దూరంలో ఈ శిబిరం ఉంది. ఆగ్రహించిన పోలీసులు వారిపై కాల్పులకు దిగడంతో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు.

## మీడియా సంస్థలపై దాడులు సరికాదు: రామ్

హైదరాబాద్,ఏప్రిల్7ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల మీద వైసీపీ నేతలు చేసిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. ప్రజస్వామ్యంలో మీడియాపై దాడులు చేయడం సరైన పద్ధతికాదన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో కేసీఆర్ హయాంలో ఉన్నప్పుడు ఇదే తరహా దాడులు చేసేవారని ప్రస్తావించారు. రాజకీయ విమర్శలు ఉంటే రాజకీయంగా చూసుకోవాలని.. బెదిరింపు ధోరణి సరికాదన్నారు.

THARANGALU DAILY NEWS
బుధవారం, 08 ఏప్రిల్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరాలి

• కలెక్టర్ స్నేహ శబరీష్



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్. 07, తరంగాలు:**
ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ శ్రీమతి స్నేహ శబరీష్ సూచించారు.టీ ప్రైడ్, తెలంగాణ ఐపాస్ వంటి పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయాలని తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి పరిశ్రమల పెట్టుబడుల ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐపాస్ చట్టం, టీ ప్రైడ్ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టీజీఐపాస్ చట్టం కింద వివిధ శాఖల నుండి అనుమతులు పొందేందుకు 30 యూనిట్లు ?36.90 కోట్ల పెట్టుబడితో దరఖాస్తు చేసుకున్నాయని తెలిపారు. అందులో 64 అనుమతులు ఇప్పటికే మంజూరు చేసినట్లు చెప్పారు.టీ ప్రైడ్ పథకం ద్వారా 2025 నవంబర్ 1 నుండి 2026 ఏప్రిల్ 7 వరకు కాలంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వాహనాల మంజూరు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో ఎస్టీ వర్గానికి 42 యూనిట్లకు ?1,34,18,564 సబ్సిడీ, ఎస్సీ వర్గానికి 1 యూనిట్‌కు ?1,36,500 సబ్సిడీ మంజూరు చేసినట్లు చెప్పారు.అలాగే మొత్తం 43 పరిశ్రమలకు పెట్టుబడి రాయితీలకు కమిటీ అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం నుండి ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ అన్ని వర్గాల యువత కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, అట్టి అవకాశాలను యువతీ యువకులు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆమే సూచించారు, అందుకోసం సంబంధిత విభాగాల సిబ్బంది ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు,ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయేందర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు దేశీ రామ్ నాయక్, శ్రీనివాస్ రావు, కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్, ఫ్యాక్టరీస్ శాఖ, కమర్షియల్ టాక్స్ శాఖ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రతినిధులు, టౌన్ ప్లానింగ్ అధికారి తారక్ సాయి, సిబ్బంది ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించిన కలెక్టర్



**సంగెం, ఏప్రిల్ 07తరంగాలు**
మండలం ఆశాలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలిచినా వరంగల్ జిల్లా డాక్టర్ సత్య శారద. ఈ సందర్భంగా నిర్మాణ పనులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లబ్ధిదారులకు సమయానికి గృహాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే లబ్ధిదారులతో మాట్లాడి, నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసి, ఎటువంటి ఆలస్యం లేకుండా పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఎంపీడీఓ రవీందర్,హౌసింగ్ డి ఇ, ఏఇ, సర్పంచ్ కొంగర మల్లమ్మ మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్, పంచాయతీ సెక్రటరీ సృజన,లబ్దిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య...




**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 7,( తరంగాలు):**
ఇల్లందు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 103 మంది లబ్ధిదారులకు 33,16,500 విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పంచాయతీల వారీగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంలో సుదిమళ్ళ పంచాయతీకి సంబంధించిన చెక్కును మాజీ సర్పంచ్ కల్తీ పద్మ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# రౌడీ షీటర్ అంగోత్ హరీష్‌కు జీవిత ఖైదు

• **జనాలను భయపెట్టడం కొరకు కేసముద్రం రైల్వే స్టేషన్‌లో యాచకుడు వ్యక్తిని చంపి తల మోడం వేరు చేసిన రౌడీ షీటర్ అంగోత్ హరీష్‌కు జీవిత ఖైదు**



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్. 0 7,తరంగాలు:**
2020 సంవత్సరం ఆగస్టు నెల 23 వ తేది అర్ధరాత్రి ఒక 30 సంవత్సరాల అంగోత్ హరీష్, గిర్నీతండా, కేసముద్రం కి చెందిన వ్యక్తి ఒక రౌడీ గా మారి ప్రజలను భయభ్రాంతులకు గురించేస్తూ బ్రతకావాలెననే ఉద్దేశ్యం తో అన్యం పుణ్యం ఎరుగని అనంతపురం కి చెందిన బిచ్చం అడుక్కునే యాచకుడు వెంకన్న, 40 సంవత్సరాలు అను వ్యక్తి పారా తో కొట్టి చంపి కత్తి తో తల ను మొండెం నుండి వేరు చేసి, మొండెం ని కర్పూరపు గోపి ఖాళీ స్థలం లో తల ని కూరగాయలు అమ్మే లక్ష్మి ఇంటి పక్కన పడేసి ఘటన లో అప్పటి ఎస్సై బి. సతీష్ వి ఆర్ ఓ పిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా అప్పటి మహబూబాబాద్ రూరల్ సీఐ లు గా పనిచేసిన జె, వెంకటరత్నం మరియు పి. రవికుమార్ లు సాక్షాలు సేకరించి, నిందుతుని అరెస్ట్ చేసి,చార్జిషీట్ ను ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్ట్ యందు ఫైల్ చేసినారు, ఈ కేసు గత ఆరు నెలల క్రితం కోర్ట్ యందు విచారణకు రాగ పి,శబరిష్. ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతి రావు పర్యవేక్షణలో కేసముద్రం సీఐ సత్యనారాయణ మరియు ఎస్సై లు క్రాంతి కిరణ్ మరియు నరేష్ లు ఈ కేసును ఛాలెంజ్ తీసుకొని ప్రతి సాక్షి విచారణకు ముందు బ్రీఫ్ చేయగా కోర్టు సి డి ఓ అశోక్ రెడ్డి సాక్షులను కోర్ట్ లో ప్రవేశపెట్టి సరియైన సాక్షం ఇపించగా, పబ్లిక్ ప్రాసీక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య వాదనలు వినిపించడం జరిగింది, జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎండి అబ్దుల్ రఫీ కేసు సాక్షాలు లు పరిశీలించి మంగళవారం నిందితుడు అంగోత్ హరీష్ కు జీవిత ఖైదు మరియు 30 వేల రూపాయలు జరిమానా



విధిచడం జరిగిందని సిఐ. సత్యనారాయణ, తెలిపారు. ఇట్టి రౌడీ షీటర్ అంగోత్ హరీష్ పైన అక్రమ వసూలు, అట్టెంప్ట్ మర్డర్, గాయపరిచిన కేసులు, దొంగతనం మరియు ఆడవారిని వేధించిన 18 కేసులలో నిందితునిగా ఉన్నాడని, ఇట్టి రౌడీషీటర్ అంగోత్ హరీష్, తాను రౌడీ అని కేసముద్రం ఏరియాలో అందరిని బెదిరించి షాపుల యజమానుల వద్ద డబ్బులు వసూల్ చేయడం ఇవ్వనివారిని కొట్టడం చేస్తుంటాడని, ఇతనిపై పిర్యాదు చేయడానికి కుడా ప్రజలు భయపడేవారని, సీఐ సత్యనారాయణ మరియు ఎస్సై క్రాంతి కిరణ్, కేసముద్రం లో ఛార్జి తీసుకున్నాక మంగళవారం కేసు ను ఛాలెంజ్ గా తీసుకొని రౌడీ షీటర్ హరీష్ నుండి ప్రజలకు మరియు బిజినెస్ చేసుకునే వారికి ఇబ్బంది లేకుండా చూసుకునేలా చర్యలు తీసుకొని రౌడీషీటర్ కి యావజీవ కారాగారా శిక్ష పడేలా కృషి చేసిన వారి సేవలకు కేసముద్రం ప్రజలు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నారని తెలిపారు.

# సాంఘిక సంక్షేమ పాఠశాల, అప్పర్ ప్రైమర్ హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...

**తొర్రూర్ ఏప్రిల్ 7 తరంగాలు...**
మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, జిల్లాలోని తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల)ప్రీ మెట్రిక్ , పోస్ట్ మెట్రిక్ అప్పర్ ప్రైమర్ హాస్పిటల్, హెల్త్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో తరగతి గదులు, డార్మెంటరీ, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించి విద్యార్థిని,





విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు, ప్రభుత్వం కల్పించే పక్కా డైట్ మెనూ ను కచ్చితంగా అమలు చేయాలని, నాణ్యమైన వేడివేడి ఆహార పదార్థాలను అందించాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ భోజనం, టిఫిన్స్, స్నాక్స్ సిద్ధం చేయాలని,పిల్లలకు, వసతి గృహాలు పాఠశాలలో భోజనం సిద్ధం చేసే సిబ్బందికి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి అట్టి నివేదికలను





సమర్పించాలని సంబంధిత వార్డెన్, ప్రిన్సిపల్ను ఆదేశించారు, ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలను క్రమం తప్పకుండా బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్ సమయాలలో సందర్శించి వారితో కలిసి భోజనం చేయాలని సూచించారు, ప్రతి విద్యా సంస్థ వసతి గృహాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన కి సంబంధిత శాఖ ప్రధాన అధికారి లేదా ప్రత్యేక అధికారి వద్దనే ఉండాలని, భోజనం, సౌకర్యం తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు, ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులకు అన్ని ఏర్పాట్లను, సౌకర్యాలను కల్పించాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు, వసతి గృహాలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ ,సానిటేషన్ లపై పిల్లలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పిల్లల యొక్క హాజరు శాతం పూర్తిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, నూతన టెక్నాలజీ ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తరగతులను నిర్వహించి ఉత్తమ ఫలితాలను సాధించుటకు కృషి చేయాలని తెలిపారు, పిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యత ఉండే విధంగా ప్రతి విభాగం టీచర్ ముందుకు సాగాలన్నారు, అనంతరం అప్పర్ ప్రైమర్ హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ ను సందర్శించి ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు, మందుల స్టాక్ రిజిస్టర్, తదితర రికార్డులను తనిఖీ చేశారు, హాస్పిటల్ పరిధిలోని సబ్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా మెరుగైన వైద్యం ప్రతి ఒక్కరికి అందించాలని సూచించారు, వైద్యం కోసం వచ్చే వారికి సేవలు అందించడం కోసం డాక్టర్స్ నిత్యం అందుబాటులో ఉండాలని, వేసవి ప్రభావం నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మాత, శిశు మరణాలను జరగకుండా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బంది పోలీస్ సంబంధిత విభాగాలు నిత్యం ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా పెట్టాలని ఆదేశించారు, అక్రమ స్కానింగ్ లు, లింగ నిర్ధారణ పరీక్షలు నిబంధనలకు విరుద్ధంగా నడిచే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి ధైర్యం భరోసా కల్పించాలని తమ పరిధిలో ఉన్నటువంటి సేవలను వేగంగా అందించాలని సూచించారు,ఆశా కార్యకర్తలతో మాట్లాడుతూ వార్డు గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ ను మెయింటైన్ చేయాలని, గర్భిణీ స్త్రీలను, చిన్న పిల్లలను ఇతర వ్యాధిగ్రస్తులను గమనిస్తూ ఉండాలని, సూచించారు, కలెక్టర్ వెంట తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, సాంఘిక సంక్షేమ శాఖ డిసిఓ జయశ్రీ, ప్రిన్సిపల్ రత్నమాల, హాస్పిటల్ డాక్టర్స్ సుగుణాకర్ రాజు, నందన దేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు,



## పదో వార్డులో నీటి సమస్యను పరిష్కరిస్తా

- సొంత ఖర్చులతో బోరు వేయించిన 10 వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్



**తొర్రూరు ఏప్రిల్ 7 తరంగాలు**

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో నీటి సమస్య లేకుండా పరిష్కరిస్తానని పదో వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్ తెలిపారు. వార్డులోని గడి పక్కన ప్రజలు నీళ్లకు ఇబ్బంది పడుతున్నారు అని తెలిసి తన సొంత ఖర్చులతో మంగళవారం బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి సమస్య లేకుండా కృషి చేస్తానని తెలిపారు. వార్డులో అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా చేసుకుంటూ వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు సురేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు ఉప్పల్ రెడ్డి, రాంరెడ్డి, మోహన్ రెడ్డి, నర్సింగోజు భగవంతయ్య, గూడ శ్రీనివాస్, నర్సింగోజు నరసింహాచారి,ఆకారపు సురేష్, నర్సింగోజు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.



## క్షణికావేశం సైబర్ మోసాలు
# యువత నాశనం చేస్తున్నాయి

- సీఐ సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కిరణ్
- సరదాగా ఫోన్ వాడకం ప్రమాదాలకు దారి
- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచన




**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, ఏప్రిల్. 0 7, తరంగాలు:**
యువత క్షణికావేశానికి లోనవకుండా జాగ్రత్తగా ఉండాలని, లేకపోతే అనవసరంగా కేసుల పాలయ్యే ప్రమాదం ఉందని కేసముద్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ హెచ్చరించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నాలుగో రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ, సెల్‌ఫోన్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన యాప్స్, ఆన్లైన్ గేమ్స్ వల్ల యువత అప్పుల పాలై తీవ్ర పరిణామాలకు దారి తీస్తున్నారని తెలిపారు. తెలియని లింకులను ఓపెన్ చేయడం ద్వారా వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్లకు చేరుతుందని, ఓటీపీ వంటి గోప్య సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదని సూచించారు. 'లోన్ వచ్చింది' వంటి పేర్లతో మోసగాళ్లు వల వేస్తారని, జాగ్రత్తగా లేకపోతే బ్యాంకు ఖాతాల్లోని డబ్బులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. డ్రైవింగ్ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, చరవాణిని సరదాగా ఉపయోగిస్తూ ప్రమాదాలకు లోనుకాకూడదని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, గంజాయి, డ్రగ్స్ వినియోగం కుటుంబాలకు కడుపుకోతలు మిగులుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సారంపల్లి దేవేంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ, సైబర్ నేరాలు మరియు మత్తు పదార్థాలపై గ్రామ ప్రజలకు చైతన్యం కల్పించిన సీఐ సత్యనారాయణ మరియు ఎస్ఐ క్రాంతి కిరణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. జి. రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ వీధులను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్సై క్రాంతి కిరణ్, గ్రామ యువ నాయకులు ఉదయ్, అధ్యాపకులు మైసయ్య, ప్రవీణ్, యాదగిరి, రవి, రాజు, మున్ని, రమాదేవి, మంజుల, సలీం, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నూతన తాసిల్దార్‌ని కలిసి వినతిపత్రం అందించిన అఖిలపక్షం నేతలు



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 7, ( తరంగాలు):**
ఇల్లందు మండలంలోని విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ గ్రామ పంచాయితీల పరిధిలోని ఓసీ నిర్వాసిత ప్రాంతాన్ని ఖాళీ చేయాలని సింగరేణి అధికారులు ప్రజలకు చెప్పటంతో ప్రజలు భయాందోళనలో బతుకుతున్నారని, వెంటనే అలాంటి చర్యలను ఆపాలని విజయలక్ష్మి నగర్,తిలక్ నగర్ సర్పంచు లు రమేష్ బాబు, స్రవంతి, అఖిలపక్ష నాయకులు ఎమ్మార్వో ని కోరారు. సింగరేణి యాజమాన్యం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నిర్ణయం చేయకుండా ఇల్లు ఖాళీ చేయమని ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సరైన విధానం కాదు అని, ఏదైనా ప్రభుత్వ అనుమతితో పూర్తి స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని లేని పక్షంలో ఎలాంటి పోరాటం చెయ్యడానికైనా సిద్ధంగా ఉంటామని అన్నారు. తర్వాత జరిగే పరిణామాలకు సింగరేణి బాధ్యత వహించాల్సివస్తుందని వారు తెలిపారు. నూతన కలెక్టర్ కి ఈ విషయంపై పూర్తిస్థాయి నివేదిక అందించాలని సమగ్ర విచారణ జరపాలని వారిని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, తిలక్ నగర్ సర్పంచ్ ధనసరి స్రవంతి,అఖిలపక్ష పార్టీ నాయకులుమాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్,అబ్దుల్ నభి,మంచాల వెంకటేశ్వర్లు, తాండ్ర నాగరాజు, క్లింట్ రోచ్, తేజావత్ లాలు,ఎట్టి హరికృష్ణ, వడ్ల శ్రీను,ధనసరి రాజు, బానోత్ హరిసింగ్, గాడేపల్లి భాస్కర్, సదారం చిన్నారి, మొగిలి, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు తాసిల్దార్‌ని కలసిన తుడుం దెబ్బ నాయకులు



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 7,( తరంగాలు ):**
ఇల్లందు తాసిల్దార్ సూర్యనారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలవాతో సన్మానించిన ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు. గోగ్గెల రామస్వామి, జార కృష్ణ, రాంబాబు, కల్తీ మల్లయ్య,మచ్చ స్వామి తదితరులు ఉన్నారు.

# పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం




- పార్టీలకతీతంగా వార్డులను అభివృద్ధి చేయడమే మా కర్తవ్యం
- చైర్ పర్సన్ - పెండెం శ్రీలక్ష్మి రామానంద్

**తరంగాలు, ఏప్రిల్:07, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**
నర్సంపేట పట్టణం మున్సిపాలిటీ 26 వ వార్డు పరిధిలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్‌తో కలిసి వార్డులో పర్యటించడం జరిగింది. చైర్ పర్సన్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణాన్ని మోడల్ సిటీగా అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో 26 వ వార్డులో ఇటీవల 90 లక్షల రూపాయలతో మెయిన్ రోడ్డు నుండి జయశ్రీ థియేటర్ నుండి పెద్ద కాలువ వరకు సిసి రోడ్డు, మెయిన్ రోడ్ భవాని టెంట్ హౌస్ నుండి పెద్ద కాల్వ వరకు సిసి రోడ్డు మరియు సైడ్ కాలువ, మెయిన్ రోడ్ సెంట్రల్ బ్యాంక్ నుండి పెద్ద కాలువ వరకు సిసి రోడ్డు మరియు కల్వర్టులు, పెద్ద కాలువ వెనక కాలనీలో సిసి రోడ్డు, పెద్ద కాలువపై డబుల్ సిసి రోడ్డు, సంజీవని అనాధ ఆశ్రమం వద్ద దాదాపు 100 మీటర్లు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అభివృద్ధిలో భాగంగా పార్టీలకతీతంగా వార్డులను అభివృద్ధి చేయడమే తమ కర్తవ్యం అన్నారు. శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు పర్యటనకు వచ్చినప్పుడు పలు హామీలు ఇవ్వడం జరిగిందని, ఎన్నికలు ముగిసి పాలకవర్గం ఏర్పడిన వెంటనే వాటిని అమలు చేసే దిశగా ముందుకు వెళుతున్నామన్న విషయాన్ని వార్డు ప్రజలకు గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వార్డులో పర్యటిస్తున్నప్పుడు మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. వార్డులో అవసరమైన చోట కల్వర్టులు, సైడ్ కాలువలు, సీసీ రోడ్లు నిర్మాణాలు చేపట్టి వార్డు అభివృద్ధికి సహకరిస్తామన్నారు. వార్డులో నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి నీటి సమస్య రాకుండా చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్యం మరియు శానిటేషన్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మల పెల్లి సందీప్, మాజీ వార్డ్ సభ్యులు గాజుల రమేష్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, వార్డ్ ఆఫీసర్ లు కాట శ్రీనివాస్, సుష్మ, వార్డు జవాన్ మాదాసి భరత్, వార్డ్ నాయకులు మేడం కుమార్, అడుప రాంబాబు, నాడెం రామకృష్ణ, దేవోజు హేమంత్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# "ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా... ఇదేనా ప్రజా పాలన"

- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అక్రమ అరెస్టును ఖండించిన
- బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే- పెద్ది సుదర్శన్ రెడ్డి



**తరంగాలు, ఏప్రిల్ :07, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**
మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అక్రమ అరెస్టును బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మీడియా సమావేశంలో పెద్ది మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా.. ఇదేనా ప్రజా పాలన.. పరిగి నియోజకవర్గం కళాపూర్, రాపోల్ రైతుల భూములను ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో 1200 ఎకరాల భూమిని కోల్పోతున్న రైతులను పరామర్శించడానికి వెళు న్న క్రమంలో హరీష్ రావును అరెస్ట్ చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణగా ఉండవలసిన మంత్రులు ముఖ్యమంత్రి అండతో చేస్తున్న మైనింగ్ మరియు భూముల దందాలను అసెంబ్లీలో మరియు బయట మీడియాలో ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి హరీష్ రావును కోకాపేటలోని స్వగృహంలో గృహనిర్బంధం చేసి పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. మార్పు పేరుతో అమలు గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజల భూములను కబ్జాలు చేయడంతో పాటు అక్రమంగా మైనింగ్ దందాలు చేస్తున్నది అన్నారు. కబ్జాలను, అక్రమ దందాలను అరికట్టవలసిన ప్రభుత్వం ప్రశ్నించిన ప్రతిపక్షాలను గృహనిర్బంధం చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. మొన్న అదిలాబాదులో ఎవరిని అక్రమ అరెస్టులు చేయట్లేమని చెప్తూనే నేడు ఈ అరెస్టులకు పాల్పడడం పిరికి పంద చర్య అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు రైతు భరోసా రాక, రుణమాఫీ చేయక, ఎరువులను సకాలంలో అందించకుండా రైతన్నలను అరిగోసకు గురి చేస్తున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, అమలు చేసే సత్తా లేక ప్రశ్నించే వారిని అక్రమ అరెస్టులు చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ప్రజల పక్షాన పోరాటం చేస్తే అక్రమ కేసులా... మీ తాటాకు చప్పుళ్ళకు బి ఆర్ ఎస్ నాయకులు అదిరేది లేదు, బెదిరేది లేదు, మాకు పోరాటాలు, ఉద్యమాలు, కేసులు, జైలు, అరెస్టులు కొత్త కావు పోలీసుల బలం ఉపయోగించి ప్రతిపక్షాలను అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం అని మండిపడ్డారు.

## కోళ్ల పందెం స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

- ఇద్దరు అరెస్టు... దర్యాప్తు చేస్తున్న పోలీసులు.
- మీడియా కు వివరాలు వెల్లడించిన ఇన్స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి.



**రంగారెడ్డి,ఏప్రిల్ 07(తరంగాలు)** కోళ్ల పందెం స్థావరంపై మెరుపు దాడి చేసి, ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు తలకొండపల్లి ఇన్స్పెక్టర్ వి జానకిరామ్ రెడ్డి మంగళవారం తెలిపారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం అంతారం గ్రామ శివారులో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కోళ్ల పందేలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలియడంతో ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి సూచనల మేరకు ఎస్ఐ కే.శేఖర్ తో పాటు పోలీసు సిబ్బంది దాడులు చేశారని తెలిపారు.ఈ దాడులలో ఇద్దరిని అదుపులోకి తీసుకోగా, మరో కొంతమంది పరారైనట్లు వివరించారు.పట్టుపడ్డ వారి నుంచి నాలుగు పందెం కోళ్లను, 05 బైక్‌లను,రెండు మొబైల్ ఫోన్లు, వెయ్యి రూపాయలు నగదును,కోళ్ల కాళ్లకు కట్టే 20 కత్తులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.నిందితులను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించినట్లు పేర్కొన్నారు.కోళ్ల పందేలు,పేకాటతో మ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా కుదేలై,అప్పుల బారిన పడుతున్నాయని అన్నారు.పారిపోయిన వారిని గుర్తించి వారిపై కూడా కేసు నమోదు చేస్తామని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## దళితరత్న అవార్డు గ్రహీత తూళ్ళ రవిని అభినందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 7,తరంగాలు** : మహా నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు మరియు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 119వ జయంతి ఉత్సవాలు 2026 సందర్భంగా దళిత సేవలో విశేష కృషి చేసినందుకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుళ్ళ రవికి దళితరత్న అవార్డు లభించింది. ఈ సందర్భంగా తుళ్ళ రవి మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతులమీదుగా దళితరత్న అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తుళ్ళ రవికి శాలువా కప్పి సత్కరించి, స్వీట్ తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దళితుల అభివృద్ధి కోసం తుళ్ళ రవి చేస్తున్న సేవలు అభినందనీయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమాజ సేవలో ఇదే విధంగా ముందుకు సాగుతూ దళితుల హక్కుల సాధన కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే కుటుంబానికి మేలు



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 07,తరంగాలు** : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన 42వ డివిజన్ ఆదర్శ కాలనీ మాలవాడ కేంద్రాలలో మహిళల ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి సిడిపిఓ విద్య ముఖ్య అతిథిగా హాజరై మహిళలు యుక్త వయసు బాలికల తో పాటు కుటుంబ సభ్యులందరూ కూడా రక్తహీనతకు గురికాకుండా ప్రతిరోజు ఆకుకూరలు పాలకూర,గోంగూర, చుక్కకూర, బచ్చలి కూర, గంగ వైల్ కూర,పొన్నగంటి కూర, కరివేపాకు ఏదైనా ఒక ఆకుకూర రోజు తీసుకోవాలని, అన్నము తక్కువ తీసుకుంటూ ఆకుకూరలు,కూరగాయలు పప్పులు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ ఉప్పు,చక్కెర నూనె తగ్గిస్తూ అన్నంలోకి నెయ్యి తప్పకుండా వాడాలని గృహిణి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాన్ని అంతా కూడా ఆరోగ్యంగా ఆనందంగా ఉంచగలుగుతారని కాబట్టి మహిళలు ఆ రోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు తెలిపారు. అనంతరం అన్నప్రాసన టి హెచ్ ఆర్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎల్ఎం కమిటీ సభ్యులు మనీషా ప్రియదర్శిని మీనాక్షి సోనీ సుప్రియ అంగన్వాడీ టీచర్లు అనిత జ్యోతిరాణి వినీత ఆయాలు యమునా మమతా స్వరూప తల్లులు పిల్లలు పాల్గొన్నారు

## సురక్షితమైన,శుభ్రమైన అలవాట్లను నేర్చుకోవాలి





- పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- వైద్య అధికారిణి నిఖిత,అభివృద్ధి శాఖ రవిచంద్ర కుమార్ రెడ్డి పిలుపు.
- మండల వైద్య శాఖ,అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహనా కార్యక్రమం.

**రంగారెడ్డి,ఏప్రిల్07(తరంగాలు)**ఆరోగ్యకరమైనజీవనశైలిని పెంపొంది ంచడంలో, సురక్షిత ఆహార సంస్కృతిని నెలకొల్పడంలో కీలకమని మండల వైద్య శాఖ అధికారిణి నిఖిత,అభివృద్ధి శాఖ రవిచంద్ర కుమార్ రెడ్డి

అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కేశంపేట మండల కేంద్రంలో ప్రజల్లో సురక్షిత ఆహారపు అలవాట్లు,పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు మండల వైద్య ఆరోగ్య శాఖ,మండల అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో 'ఈట్ రైట్ వాక్' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించ బడింది.ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా మండల వైద్య శాఖ అధికారిణి నిఖితతో అభివృద్ధి శాఖ రవిచంద్ర కుమార్ రెడ్డి జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ వాక్, ఆహార భద్రతా ప్రమాణాల అమలు పట్ల చైతన్యం కల్పించే లక్ష్యంతో జరిగిందన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శుభ్రమైన ఆహారం తీసుకోవడం,ఆహార పదార్థాల నిల్వ, వంటలో పరిశుభ్రత పాటించడం,కాలపరిమితి ముగిసిన ఆహార పదార్థాలను వాడకూడదని సూచించారు.పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,లైసెన్సు కలిగిన, పరిశుభ్రమైన ఆహార కేంద్రాల నుంచే ఆహారం కొనుగోలు చేయాలని ఆయన ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.రవి చంద్ర కుమార్ రెడ్డి,మండల మెడికల్ అధికారిణి నిఖిత,సర్పంచ్ సంతోష శ్రీశైలం,సర్పంచ్,వార్డు సభ్యులు,దివ్య సింగ్,ఐసీడిఎస్ సూపెర్వైజర్ సమంత,ఐసిడిఎస్.సూపెర్వైజర్ సదానందం,ఎంపీహెవో శ్రీనివాస్, ఎంపీహెచ్ఈ వో,ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు పిహెచ్సి సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





- పైడిపల్లి,ఆరెపల్లె గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- రూ.2.52 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 07,తరంగాలు : ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి, ఆరెపల్లె గ్రామాల్లో సుమారు రూ.2 కోట్ల 52 లక్షల నిధులతో చేపట్టనున్న రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణ పనులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్ మరియు పలువురు పలు సమస్యలు మీద వినతి పత్రాలు అందజేశారు.

ఈ అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ

నగర పరిధిలోని గ్రామాలు, కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు సమగ్రంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందన్నారు.

పైడిపల్లి, ఆరేపల్లె గ్రామాల్లో చాలా కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యలు మరియు వర్షాకాలంలో ఏర్పడే నీటి నిల్వ సమస్యలను పరిష్కరించేందుకు ఈ అభివృద్ధి పనులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం అవడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం నెలకొంటుందని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం ద్వారా ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులు నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు మరియు కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే నాగరాజు సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు నిర్వహించాలని, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు.

వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి కాలనీ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల సమస్యలను తెలుసుకుని దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





## అక్రమ పట్టా ను రద్దుచేసి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**జఫర్ గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 7,(తరంగాలు)**: మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 192 ఉన్న దేవాదాయ భూమిపై అక్రమంగా జారీ చేసిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రద్దుచేసి, సంబంధిత వ్యక్తులపై, అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. దేవాదాయ భూమిని ఎండోమెంట్, ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని, ప్రవేటు వ్యక్తుల పైన పట్టేదారు పాసుపుస్తకం రద్దుచేసి, అక్రమంగా పట్టా చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ 192 సర్వే నెంబర్లు3 ఎకరాల 35 గుంటలు బైరాగి హనుమాన్ దేవస్థానం కి చెందిన ఎండోమెంట్ భూమిగా పూర్వం నుండి ఉన్నది. ఈ భూమికి సంబంధం లేని వ్యక్తులు దేవాదాయ భూమిని అక్రమంగా పట్టా చేసుకోవడం జరిగింది. గతంలో కలెక్టర్లు పట్టాను రద్దు చేసిన. ప్రైవేట్ వ్యక్తులు మరల పట్టాలు చేసుకోవడం జరిగింది. ఇట్టి పట్టాలను రద్దుచేసి, దేవాదాయ భూమిని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ హిందూ పబ్లిక్ ఎండోమెంట్స్ ఆక్ట్, 1987 ప్రకారం దేవాలయ భూములు ఎటువంటి వ్యక్తులకు బదిలీ చేయరాదు. అక్రమంగా పొందిన పట్టేదారు పుస్తకాలను తక్షణమే రద్దు చేయగలరు. సంబంధిత వ్యక్తులపై రెవెన్యూ రికార్డు నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న రెవెన్యూ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమంగా పట్టా చేసుకున్న వ్యక్తులు ప్రభుత్వ ఉద్యోగులుగా చలామణి అవుతున్నారు. వెంటనే వారి ఉద్యోగాలకు సస్పెన్స్, పెన్షన్ నిలుపుదల అంటే చర్యలు తీసుకొని. బైరాగి దేవాలయ భూమిని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం. అలాగే స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇట్టి దేవాలయ భూమిపై అక్రమ కొట్టాలను రద్దుచేసి ప్రభుత్వ భూమి కాపాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కార్యదర్శి సభ్యులు కాట సుధాకర్ , మండల నాయకులు ఉపసర్పంచ్ ముక్కెర గంగరాజు, మండల నాయకులు నక్క యాకయ్య,ఎస్.కె ఇక్బాల్,కాట శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కపూట పనికి అనుమతినివ్వండి



**తొర్రూర్ ఏప్రిల్ 7 తరంగాలు**

గత వారం రోజులుగా పగటిపూట భారీగా పెరిగిన ఎండల కారణంగా మున్సిపల్ కార్మికులకు ఒక పూట పనికి అనుమతినివ్వాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం) ఆధ్వర్యంలో నేడు తొరూరు మున్సిపల్ కమిషనర్ శ్యామ్సుందర్ కు ఒక వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు టి యు సి ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ గత వారం రోజులుగా 35 డిగ్రీల సెల్సియస్ ఎండలు పెరిగినందున మధ్యాహ్నం రెండు గంటలకు డ్యూటీ చేయడానికి వచ్చే కార్మికులపై ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే ప్రమాదం ఉందని అన్నారు. పెరిగిన ఎండలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు శరీరంలో నీటి నిలువలు తగ్గిపోయి ఎండ దెబ్బ వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. శరీరంలో నీటినిలు తగ్గి ప్రాణాపాయ ప్రమాదం మంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉదయం 5 గంటల నుండి 12 గంటల వరకు ఒక్క పూట పనికి అనుమతులు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్యామ్సుందర్ మాట్లాడుతూ ఈ నెల 10 నుండి ఒక పూట పనిని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి యు సి ఐ జిల్లా కోశాధికారి కే సంపత్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరవపల్లి వెంకన్న జిల్లా అధ్యక్షులు వేల్పుల మహేందర్ మాచర్ల మురళి తో పాటు శ్రీరాములు మహేష్,స్వరూప,లక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## భద్రత కొరకు లైఫ్ ఇన్సూరెన్స్ చేయించిన సర్పంచ్ పాయం లలిత

**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 7, ( తరంగాలు ):** ఈరోజు ఇందిరానగర్ గ్రామపంచాయతీ లో సర్పంచ్ పాయం లలిత ఆధ్వర్యంలో, మల్టిపార్పస్ వర్కర్స్ కు పనిలో భద్రత కొరకు లైఫ్ ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆదిత్య, సెక్రటరీ శ్రీనివాస్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# కళ్యాణ్ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జఫర్గడ్ ప్రతినిధి,ఏప్రిల్ 7,(తరంగాలు):** మండల కేంద్రంలో ని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి సంబందించిన 20మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 20లక్షల 02వేల 320రూపాయల విలువగల చెక్కులను అలాగే 45మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 13లక్షల 29వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సర్పంచులు ప్రత్యేక చొరవ తీసుకొని మే 31లోపు మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల చెప్పాలని అధికారులతో సమస్య పరిష్కారం కాకపోతే నా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పూర్తి స్థాయిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన గ్రామాలకే రెండో విడతలో ఇండ్లు కేటాయిస్తానని స్పష్టం చేశారు. వారి కోతలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు స్థానిక సర్పంచులు సహకారం అందించాలని సూచించారు. వ్యవసాయ శాఖ వారు వ్యవసాయ యాంత్రికరణ కు 50శాతం సబ్సిడీ తో రూటవేటర్లు, బేయిలర్స్, డ్రోన్లు, బ్యాటరీ స్ప్రేయర్స్ వంటి పనిముట్లు అందిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ యాంత్రికరణ ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గి కొంతవరకు లాభసాటిగా ఉంటుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ దిశగా రైతులను ప్రోత్సాహించాలని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని గత పాలకులు స్వార్థ ప్రయోజనాలకు ఉపయోంచుకున్నారని, వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు కూడబెట్టుకున్నారే తప్ప ప్రజలకు ఒరేగబెట్టింది ఏమి లేదని విమర్శించారు. తెలంగాణ వనరులను అడ్డగోలుగా అందినకాడికి దోచుకొని 8లక్షల కోట్లు అప్పు చేసి దివాళా తీయించారాని ఆరోపించారు. ఇప్పుడు వాళ్లే ఏమి తెలియని సుద్దపూసల లెక్క నీతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో గత 15ఏళ్ళ ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి పదవులు, పథకాలు, పనులు అమ్ముకోవడమే కాకుండా చిల్లర పనులు, చిలిపి చేష్టలతో నియోజకవర్గ పరువు తీసాడని అలాంటి వారి పరిస్థితి ఇప్పుడు ఏ విధంగా ఉందో మీకే తెలుసని అన్నారు. సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు ఎక్కడా ఏవిధమైన అవినీతికి ఆస్కారం ఇవ్వకుండా పని చేయాలని సూచించారు. నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు అవసరం లేదని అర్హత ఉన్నవారికి సంక్షేమ ఫలాలు అందించడమే మన ధ్యేయంగా ఉండాలని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడితేనే వాళ్ళు మనల్ని గుర్తు పెట్టుకుంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తహసీల్దార్ శ్రీనివాస్ , ఎంపిడివో సుమన్ ,ఎ ఆర్ ఐ దేవేందర్ నాయక్ అన్నీ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# జీళ్ళ చెరువులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 7 (తరంగాలు) :** జీళ్ళచెరువులో నూతనంగా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం జిల్లా ఎంపీ రఘురాం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు సరైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మధ్యవర్తుల బాధలు లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా ఈ కేంద్రం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా జీళ్ళచెరువు పరిసర ప్రాంతాల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు ఇది ఒక కీలక అడుగని అన్నారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఐత గాని వెంకటరమణ--నాగేశ్వరరావు, మునిగేపల్లి సర్పంచ్ గంగా ప్రవంతి - రవి, చేగొమ్మ సొసైటీ సీఈఓ రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, గుడి చైర్మన్ లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాఫీసుద్దీన్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు మంకెన వాసు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొక్కఉపేందర్, సైదా నాయక్ సర్పంచులు మల్లెల స్వాతి--ఉపేందర్ వెంకటేష్ నాయక్, బాణోత్ నాగేశ్వరరావు,బొంగానాయక్, బదావత్ నరేష్, బాణోతు రవి, జర్పుల శ్రీను నాయక్, నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి,జొన్నలగడ్డ రవి , జూకురి గోపాలరావు, మాదాసు ఉపేందర్, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, బాణోతు రవి, కూసుమంచి మండల తహసీల్దార్ డి సైదులు, మార్క్ఫెడ్ ,వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో ప్రచారమా...

- విద్యా శాఖ అధికారులు ఏం చేస్తున్నారు?
- ప్రైవేట్ స్కూల్స్ పై నిఘా ఎక్కడా?
- డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ గోపాల్ నారాయణ ఆగ్రహం.

**రంగారెడ్డి,ఏప్రిల్ 07(తరంగాలు)**

అసలే ఎండాకాలం ఆపై మధ్యాహ్నం కొంతమంది పాఠశాల విద్యార్థులతో కలసి 12 సంవత్సరాల బాల విద్యార్థులతో ఇండియన్ గ్లోబల్ స్కూల్ కరపత్రాలను కుంట స్కూల్,జియోన్ స్కూల్ బాల విద్యార్థులతో ఇంటింటికి /షాప్ షాప్ కు రోడ్డు పై పంచడం పట్టణంలో చర్చనీయాంశమైంది.పాఠశాలకు సంబందించిన కరపత్రాలను పంచె సమయంలో డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ గోపాల్ నారాయణ దృష్టిలో పడటంతో విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నానని మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,,కరపత్రాలను పంచడం



అందులోను ఉదయం 10:30కు 12 సంవత్సరాల బాల విద్యార్థులతో ఇండియన్ గ్లోబల్ స్కూల్ పాంప్లెంట్లను కుంట స్కూల్ జియోన్ స్కూల్ బాల విద్యార్థులతో ఇంటింటికి /షాప్ షాప్ కు రోడ్డు పై అధిక వేడి లో



పంచుతున్న విద్యార్థులను పరిస్తితి అడిగి తెలుసుకున్నానని అన్నారు.విద్యా శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.ఇండో గ్లోబల్ స్కూల్ యజమాన్యంపై చట్ట ప్రకారం చర్య తీసుకోబడుతుందని మీడియా ద్వారా తెలియజేస్తున్నారు...

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ద్యేయం

- భవిష్యత్తులో కాలనీలకు వరద ముప్పు లేకుండా శాశ్వత పరిష్కారమే లక్ష్యం
- అభివృద్ధి పనులు నాణ్యతగా, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే
- గోపాలపురం కాలనీలకు వరద ముప్పు నివారణకు రూ.4 కోట్ల రూపాయలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ కావ్య,మేయర్ సుధారాణి,ఎమ్మెల్యే నాగరాజు



హన్మకొండ ప్రతినిధి,
07 ఏప్రిల్,తరంగాలు : ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ద్యేయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాలపురం ఊర చెరువు గట్టు ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో తెగిపోవడంతో గోపాలపురం పరిధిలోని పలు కాలనీలు తీవ్ర ముంపుకు గురైన విషయం తెలిసిందే. చెరువు గట్టు తెగిపోవడంతో భారీగా వచ్చిన వరద నీరు కాలనీల్లోకి చేరి ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసింది. అనేక ఇళ్లలోకి నీరు చేరడంతో గృహోపకరణాలు దెబ్బతిన్నాయి. కాలనీలోని ప్రజలు భయాందోళనలకు గురై రోజులు గడిపిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో గోపాలపురం చెరువు గట్టు వద్ద బలమైన రిటైనింగ్ వాల్ నిర్మించాలని నిర్ణయించగా, ఇందుకు సుమారు 4 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి వరంగల్ ఎంపీ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ
గోపాలపురం ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజలకు మళ్లీ ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చెరువు గట్టు వద్ద బలమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టడం ద్వారా భవిష్యత్తులో వరద నీరు కాలనీల్లోకి చేరకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు ఉన్నా వెంటనే గుర్తించి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా వరదలు, ముంపు సమస్యలు తలెత్తే ప్రాంతాల్లో మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజలకు భద్రత కల్పించడం కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించే దిశగా అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. గోపాలపురం ప్రాంత ప్రజలు భవిష్యత్తులో ముంపు భయం లేకుండా ప్రశాంతంగా జీవించేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు. అలాగే చెరువు అక్రమనకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని గత పది ఏళ్లలో గత ప్రభుత్వం విలీన గ్రామాలని విస్మరిస్తూ అభివృద్ధికి ఆమడత దూరం పెడుతూ వారి సమస్యలు పరిష్కరించగా మా ప్రభుత్వం ఏర్పడ్డ రెండున్నర ఏళ్లలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు మౌలిక వసతులు కల్పిస్తూ ముందుకు వెళ్తున్నామని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరూ టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే రాబోయే కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి చేత అందర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనతో పాటు తాగునీటి సమస్య కోసం 512 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని త్వరలో వాటి పనులు కూడా ప్రారంభం కాబోతున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు మరియు స్థానిక ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు.



# డ్రాగన్ దూకుడుకు భారత్ దౌత్య చెక్



- విదేశాంగ విధానంలో వ్యూహాత్మక సమతుల్యత
- చైనా విస్తరణవాదం, భారత స్వతంత్ర విదేశాంగం,
- సరిహద్దు సవాళ్లు - ఆర్థిక సంబంధాలు

డెస్క్, ఏప్రిల్ 07 (తరంగాలు ప్రతినిధి): ప్రపంచ రాజకీయ యవనికపై చైనా తన ఆర్థిక, సైనిక శక్తిని వేగంగా విస్తరిస్తున్న తరుణంలో, భారత విదేశాంగ విధానం ఒక అత్యంత కీలకమైన దశకు చేరుకుంది. ఒకవైపు అంతర్జాతీయ వేదికలపై చైనా తన ఆధిపత్యాన్ని చాటుకుంటూ గ్లోబల్ లీడర్‌షిప్ కోసం ప్రయత్నిస్తుండగా, భారత్ తన 'స్ట్రాటజిక్ ఆటానమీ'ని కాపాడుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యంగా మధ్యప్రాచ్య వివాదాల్లో మధ్యవర్తిత్వం వహించడం, పాకిస్థాన్‌తో కలిసి ప్రాంతీయ వ్యూహాలు రచించడం వంటి చైనా చర్యలు భారత భద్రతా ప్రయోజనాలకు సవాలుగా మారాయి. ఈ క్రమంలో భారత్ తన విదేశాంగ వ్యూహాన్ని కేవలం ప్రతిస్పందనగా కాకుండా, ఒక దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తోంది. చైనా ప్రభావం పెరుగుతున్న కొద్దీ భారత్ తన దౌత్య పదునును పెంచుకుంటూ అంతర్జాతీయ స్థాయిలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోంది.

భారతదేశం ప్రస్తుతం "మల్టీపోలార్ వరల్డ్" అంటే బహుళ శక్తుల ప్రపంచం అనే సిద్ధాంతాన్ని బలంగా నమ్ముతోంది. ఆసియా ఖండం కేవలం చైనా కనుసన్నలలోనే నడవాలనే ఏకపక్ష ధోరణిని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది. అన్ని దేశాలకు సమాన అవకాశాలు, సముద్రయాన స్వేచ్ఛ ఉండాలని కోరుకునే భారత్, ఇందుకోసం అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి 'క్వాడ్' వంటి కూటముల్లో చురుగ్గా పాల్గొంటోంది. అయితే, అదే సమయంలో చైనాతో పూర్తిగా సంబంధాలు తెంచుకోకుండా, అవసరమైన చోట సంభాషణలు కొనసాగిస్తూనే ఉంది. ఈ "సహకారం మరియు పోటీ" అనే ద్వంద్వ విధానమే ప్రస్తుత భారత దౌత్యానికి వెన్నెముకగా నిలుస్తోంది. ప్రపంచ వేదికపై ఏ ఒక్క దేశం ఆధిపత్యం చలాయించకుండా చూడటమే భారత్ యొక్క ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

గాల్వాన్ లోయ ఉదంతం తర్వాత రెండు దేశాల మధ్య నెలకొన్న అపనమ్మకం ఇప్పటికీ పూర్తిగా తొలగిపోలేదు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు తగ్గకముందే వ్యాపార సంబంధాలను పునరుద్ధరించడంపై భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇటీవల ఐదు ఏళ్ల విరామం తర్వాత భారత వ్యాపార ప్రతినిధులు చైనాలో పర్యటించడం కొంత సానుకూల మార్పును సూచిస్తున్నప్పటికీ, భద్రతా పరమైన ఆందోళనలు మాత్రం సజీవంగానే ఉన్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలు మరియు స్వచ్ఛ ఇంధన రంగాల్లో చర్చలు జరపడం ద్వారా ఆర్థిక ప్రయోజనాలను పొందాలని చూస్తున్నా, దేశ రక్షణ విషయంలో మాత్రం భారత్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. సరిహద్దు వివాదం పరిష్కారం కాకుండా పూర్తి స్థాయి స్నేహ సంబంధాలు సాధ్యం కావని భారత్ స్పష్టం చేస్తోంది.

సాంకేతిక పరిజ్ఞానం విషయంలో భారత్ అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ముఖ్యంగా చైనా తయారీ సీసీటీవీ కెమెరాల తొలగింపు మరియు చైనా యాప్‌లపై నిషేధం వంటి నిర్ణయాలు, టెక్నాలజీ రంగంలో చైనాపై ఆధారపడకూడదనే భారత దృఢ సంకల్పాన్ని స్పష్టం చేస్తున్నాయి. డేటా భద్రత మరియు జాతీయ భద్రత దృష్ట్యా ఇటువంటి కఠిన నిర్ణయాలు అనివార్యమని ప్రభుత్వం భావిస్తోంది. మన దేశ సమాచారం పొరుగు దేశం చేతుల్లోకి వెళ్లకుండా పటిష్టమైన సైబర్ రక్షణ వ్యవస్థను నిర్మించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇది కేవలం టెక్నాలజీ పరమైన నిర్ణయం మాత్రమే కాదు, ఒక గొప్ప వ్యూహాత్మక అడుగు కూడా అని విశ్లేషకులు చెబుతున్నారు. దేశీయంగా సెమీకండక్టర్ల తయారీని ప్రోత్సహించడం ద్వారా చైనాపై ఆధారపడటాన్ని తగ్గించే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి.

ఆర్థికంగా భారత్ ఒక క్లిష్టమైన మలుపులో ఉంది. చైనా మనకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అయినప్పటికీ, సరఫరా గొలుసు కోసం ఒకే దేశంపై ఆధారపడటం ప్రమాదకరమని భారత్ గుర్తించింది. అందుకే "డీ-రిస్కింగ్" విధానం ద్వారా ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలను వేగవంతం చేస్తోంది. చైనా ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా దేశీయంగా 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని బలోపేతం చేస్తోంది. కేవలం చైనా నుండి ముడి పదార్థాల దిగుమతిపై ఆధారపడకుండా, ఇతర ఆగ్నేయాసియా దేశాలతో సంబంధాలను మెరుగుపరుచుకుంటోంది. ఆర్థిక స్వావలంబన సాధించడం ద్వారా మాత్రమే చైనా యొక్క ఆర్థిక ఒత్తిడిని తట్టుకోగలమని భారత్ బలంగా విశ్వసిస్తోంది. ఈ మార్పు భారత ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేస్తుందని అంచనా.

చైనా "స్ట్రింగ్ ఆఫ్ పెర్ల్స్" వ్యూహంతో భారత భూభాగాన్ని సముద్ర మార్గం ద్వారా చుట్టుముట్టాలని చూస్తుంటే, దానికి ప్రతిగా భారత్ హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన నావికాదళ శక్తిని పెంచుకుంటోంది. శ్రీలంక, మాల్దీవులు, మయన్మార్ వంటి దేశాల్లో చైనా పెట్టుబడుల ద్వారా భారత ప్రయోజనాలకు విఘాతం కలగకుండా భారత్ తన 'నైబర్‌హుడ్ ఫస్ట్' పాలసీని అమలు చేస్తోంది. మిత్రదేశాలతో కలిసి సంయుక్త విన్యాసాలు నిర్వహించడం మరియు వ్యూహాత్మక రేవుల అభివృద్ధిలో భాగస్వామి కావడం ద్వారా చైనాకు చెక్ పెడుతోంది. హిందూ మహాసముద్రంపై పట్టు సాధించడం అనేది కేవలం రక్షణ కోణంలోనే కాకుండా, అంతర్జాతీయ వాణిజ్య మార్గాల భద్రత దృష్ట్యా కూడా భారత్‌కు అత్యంత కీలకం.

అంతర్జాతీయంగా అమెరికా మరియు చైనా మధ్య మారుతున్న సంబంధాలు భారత్‌కు కొత్త సవాళ్లను విసురుతున్నాయి. ఈ రెండు అగ్రరాజ్యాల మధ్య వైరం పెరిగినా లేదా వారు రహస్యంగా ఒప్పందాలు చేసుకున్నా, అది భారత ప్రాధాన్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే భారత్ తనకంటూ ఒక సొంత బలాన్ని నిర్మించుకోవాలని చూస్తోంది. ఏ కూటమిలోనూ శాశ్వతంగా చేరిపోకుండా, తన ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించే 'మల్టీ-అలైన్మెంట్' విధానాన్ని అనుసరిస్తోంది. రష్యా వంటి పాత మిత్రులతో సంబంధాలను కొనసాగిస్తూనే, పశ్చిమ దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంచుకుంటోంది. ఈ రకమైన దౌత్య చాతుర్యం భారత్‌ను ప్రపంచ వేదికపై ఒక ప్రత్యేక శక్తిగా నిలబెడుతోంది. చైనా ప్రభావం కేవలం ఆసియాకే పరిమితం కాకుండా ఆఫ్రికా మరియు లాటిన్ అమెరికా దేశాలకు కూడా విస్తరిస్తోంది. ఆ దేశాల్లో చైనా అప్పుల ఉచ్చు లో చిక్కుకున్న దేశాలకు భారత్ ఒక ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడం, మౌలిక సదుపాయాల కల్పనలో సాయపడటం ద్వారా గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాల)కు నాయకత్వం వహించాలని భారత్ ఆశిస్తోంది. దీనివల్ల అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు మద్దతు పెరగడమే కాకుండా, చైనా యొక్క ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకునే అవకాశం లభిస్తుంది. మానవీయ కోణంలో భారత్ చేసే సహాయం ఆయా దేశాల ప్రజల్లో మన దేశం పట్ల సానుకూలతను పెంచుతోంది.

చైనా తన విస్తరణవాద ధోరణితో పొరుగు దేశాలను ఇబ్బందులకు గురిచేస్తుండగా, భారత్ మాత్రం 'వసుధైక కుటుంబం' అనే నినాదంతో అందరినీ కలుపుకుపోవాలని చూస్తోంది. ఇదే భారత విదేశాంగ విధానంలోని గొప్పతనం. సహకారం అవసరమైన చోట స్నేహ హస్తం అందించడం, పోటీ అవసరమైన చోట గట్టిగా ఎదుర్కోవడం అనేది ఒక సున్నితమైన సమతుల్యత. ఈ విధానం వల్ల భారత్ అటు అగ్రరాజ్యాలతోనూ, ఇటు అభివృద్ధి చెందుతున్న దేశాలతోనూ మంచి సంబంధాలను కలిగి ఉండగలుగుతోంది. భవిష్యత్తులో చైనా నుండి ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి భారత్ తన అంతర్గత శక్తిని, ముఖ్యంగా ఆర్థిక మరియు సైనిక రంగాల్లో మరింత మెరుగుపరుచుకోవాలి. చైనా ప్రభావం పెరుగుతున్న ఈ కాలంలో భారత విదేశాంగ విధానం ఒక గొప్ప పరీక్షను ఎదుర్కొంటోంది. సహకారం మరియు పోటీ అనే ఈ ద్వంద్వ విధానాన్ని సమర్థవంతంగా నిర్వహించడమే భారత్ యొక్క విజయ రహస్యం. ఇదే భవిష్యత్తులో భారత్‌ను గ్లోబల్ పవర్‌హౌస్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తుంది. సవాళ్లు ఎన్ని ఉన్నప్పటికీ, తన ప్రాచీన ధర్మాన్ని ఆధునిక వ్యూహాలతో మేళవించి భారత్ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో ప్రతి అడుగూ జాగ్రత్తగా వేయడం ద్వారా, చైనా ఆధిపత్యాన్ని అడ్డుకుంటూనే ప్రపంచ శాంతికి భారత్ తోడ్పడగలదు. దౌత్యపరమైన ఈ విజయం దేశ భవిష్యత్తును సువర్ణ అక్షరాలతో లిఖించనుంది.

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

- రూ. 64.35 లక్షల విలువైన మత్తుపదార్థాలు స్వాధీనం
- చిలకలగూడ, ఆదిభట్ల, సనత్ నగర్ పోలీసుల జాయింట్ ఆపరేషన్
- ఐదుగురు నిందితుల అరెస్టు.. టైల్స్ వ్యాపారంలో నష్టాలతో డ్రగ్స్ బాట
- టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించిన ఆపరేషన్ వివరాలు




**హైదరాబాద్, ఏప్రిల్ 07 (తరంగాలు ప్రతినిధి):** హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల విక్రయాలకు వ్యతిరేకంగా పోలీసులు చేపట్టిన ప్రత్యేక గాలింపు చర్యల్లో భారీ విజయం లభించింది. నగరంలోని చిలకలగూడ, ఆదిభట్ల మరియు సనత్ నగర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన జాయింట్ ఆపరేషన్‌లో సుమారు రూ. 64.35 లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురు నిందితులను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ మంగళవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. నగరంలో డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపేందుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా ఈ దాడులు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.పోలీసులు జరిపిన ఈ ఆపరేషన్‌లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలతో పాటు నిందితుల వద్ద ఉన్న రూ. 50,000 నగదును సీజ్ చేశారు. వీటితో పాటు డ్రగ్స్ రవాణాకు ఉపయోగిస్తున్న ఒక ద్విచక్ర వాహనం మరియు ఐదు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులు రహస్యంగా మత్తుపదార్థాలను విక్రయిస్తున్నారనే పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ మరియు లోకల్ పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించి వీరిని పట్టుకున్నారు. నిందితుల నెట్‌వర్క్ ఎంతవరకు విస్తరించి ఉందనే కోణంలో ప్రస్తుతం లోతైన విచారణ జరుపుతున్నామని, ఈ గొలుసుకట్టులో ఉన్న మరికొందరిని త్వరలోనే అరెస్టు చేస్తామని డీసీపీ స్పష్టం చేశారునిందితుల నేపథ్యం గురించి పోలీసులు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. పట్టుబడిన ఐదుగురు నిందితులు గతంలో గౌరవప్రదమైన ఉద్యోగాలు చేసినవారేనని ప్రాథమిక విచారణలో తేలింది. ఆ తర్వాత వారంతా కలిసి టైల్స్ వ్యాపారాన్ని ప్రారంభించారని, అయితే అందులో భారీగా నష్టాలు రావడంతో సులభంగా డబ్బు సంపాదించే మార్గాలను వెతికారని డీసీపీ వివరించారు. ఈ క్రమంలోనే వారు డ్రగ్స్ మాఫియాతో చేతులు కలిపి మత్తుపదార్థాల విక్రయాల్లోకి దిగారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కడానికి వారు ఎంచుకున్న ఈ అడ్డదారి చివరకు కటకటాల వెనక్కి నెట్టిందని పోలీసులు తెలిపారు.

హైదరాబాద్‌ను డ్రగ్స్ రహిత నగరంగా మార్చేందుకు పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని వైభవ్ గైక్వాడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా యువత మరియు విద్యార్థులే లక్ష్యంగా సాగుతున్న ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టేందుకు ఐటీ కారిడార్ మరియు విద్యా సంస్థల సమీపంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టుబడిన నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ భారీ డ్రగ్స్ పట్టివేతతో నగరంలో సరఫరా అవుతున్న ఒక ప్రధాన నెట్‌వర్క్‌ను ఛేదించగలిగామని పోలీసులు భావిస్తున్నారు. నిందితులు డ్రగ్స్‌ను ఎక్కడి నుండి తీసుకువస్తున్నారు, ఎవరికి విక్రయిస్తున్నారు అనే అంశాలపై సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తున్నారు. నగరంలో డ్రగ్స్ విక్రేతలపై ఉక్కుపాదం మోపుతామని, అక్రమ మార్గాల్లో సంపాదించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని తనిఖీలు ముమ్మరం చేస్తామని ఆయన ప్రకటించారు.

THARANGALU DAILY NEWS
బుధవారం, 08 ఏప్రిల్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## కన్నుల పండువగా కంఠమహేశ్వర స్వామి కళ్యాణం



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 7,తరంగాలు :** గీసుకొండ మండలం గొర్రెకుంట గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దేవుడు శ్రీ కంఠమహేశ్వరుని బోనాలు, కళ్యాణం మంగళవారం కన్నుల పండువగా జరిగింది.ఈ నెల 5న ఆలయంలో, గ్రామంలో మామిడి తోరణాలు,విబూది దారణ,జల బందెలతో జాలాభిషేకం జరిగింది.6న పురుషులు తెల్ల పంచె, కండువా, స్త్రీలు పసుపు రంగు వస్త్రాలు ధరించి రేణుక ఎల్లమ్మ, కంఠ మహేశ్వరుని బోనంతో గ్రామంలో డప్పు చప్పుళ్లతో ఊరేగింపుతో ఆలయానికి వచ్చి సమర్పించారు.మంగళవారం సాయంత్రం బలిహారం, మోకు ముస్తాజులకు పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల బీజేపీ కానిస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్.పగడాల కాళీ ప్రసాద్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు పాలకుర్తి రాజేందర్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,రోడ్డు భవనాల శాఖ డీఈ కల్లెపు కిరణ్ గౌడ్,పాలకుర్తి వెంకటేశర్లు గౌడ్, పాలకుర్తి రమేష్ గౌడ్, శ్రీ కాంత్ గౌడ్, రాజేందర్ గౌడ్, ఎరుకల రవీందర్ గౌడ్,చింత సమ్మయ్య గౌడ్,పాలకుర్తి రామ్మోహన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజేష్ గౌడ్, శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లి ఎస్సీ హాస్టళ్లలో ప్రైవేటు వ్యక్తులు విధులు నిర్వహణ

- మాకు జీతం ఇచ్చేది వార్డెన్ నే
- ప్రైవేట్ వ్యక్తులు.
- డివిజన్ అధికారే పాత్రధారి??సూత్రధారి??!!.
- ఖమ్మం పట్టణాన్ని వదలని డివిజన్ అధికారి.
- మండలంలో కనపడని డివిజన్ అధికారి.
- గతంలోనూ అనేక ఆరోపణలు.
- నన్ను అడిగే వారెవరు.
- ఇష్టను రాజ్యాంగా డివిజన్ అధికారి తీరు.
- బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి: టీఎస్ఎస్ఏ డిమాండ్.

**తరంగాలు బ్యురో, ఖమ్మం న్యూస్ ఏప్రిల్ 7.**

ఖమ్మం డివిజన్ పరిధిలోని నేలకొండపల్లి మండలంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహంలో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగుల స్థానంలో ప్రైవేటు వ్యక్తులు విధులు నిర్వహిస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి అని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ( టి ఎస్ ఎస్ ఏ ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యనారాయణ ఆరోపించారు.హాస్టల్‌లో పనిచేయాల్సిన కొంతమంది ఉద్యోగులు విధులకు హాజరుకాకుండా, వారి స్థానంలో ఇతరులను నియమించి పూర్తి జీతాలు పొందుతున్నారని అన్నారు. ఒకే హాస్టల్‌లో ముగ్గురు ఉద్యోగులు విధులు నిర్వహించకుండా, ఉండటం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన నాలుగో తరగతి ఉద్యోగులు వసతి గృహాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఇతర వ్యక్తులు విధులు నిర్వహించడం అత్యంత దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నేలకొండపల్లి ఎస్సీ పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహంలో విద్యార్థినిల సంఖ్య తక్కువగా ఉండటం, హాస్టల్ అధికారిణి డ్యూటీకి ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి నెలకొనడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రస్తుతం హాస్టల్ సిబ్బందే వసతి గృహాన్ని నడిపిస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం డివిజన్ స్థాయిలో కూడా పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని, డివిజన్ అధికారి జాడ లేకపోవడం, తన పరిధిలోని వసతి గృహాలను పర్యవేక్షించకపోవడం, డ్యూటీలను సక్రమంగా నిర్వహించకపోవడం వంటి అంశాలు పలు అనుమానాలకు తావిస్తున్నాయని అన్నారు. డివిజన్ మొత్తం సిబ్బంది విధుల్లో గందరగోళం నెలకొన్నదని, అసలు ఉద్యోగులు జాడలేరని, దీని ప్రభావం విద్యార్థుల భవిష్యత్తుపై పడుతుందని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు అందుబాటులో ఉండి మంచి ఆహారాన్ని అందించాల్సిన, ఉద్యోగులే ఇలా వ్యవహరించటం చాలా బాధాకరమన్నారు.వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపి, ప్రభుత్వం నియమించిన ఉద్యోగుల స్థానంలో పనిచేస్తున్న ప్రైవేటు వ్యక్తులను విధులు నుండి తొలగించాలని, డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని అన్నారు. లేనిపక్షంలో జాతీయ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

# దూరంధర్ - 2 చిత్రాన్ని వీక్షించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావు, డాక్టర్ వన్నాల వెంకటరమణ





**హైదరాబాద్, ఏప్రిల్ 7,తరంగాలు** :హైదరాబాద్ లోని ఆర్.టి.సి.క్రాస్ రోడ్డులోని ఓడియన్ థియేటర్ లో దూరంధర్ - 2 చిత్రాన్ని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావుతో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ వీక్షించారు.అనంతరం ఏర్పాటు చేసిన పత్రికమిత్రుల సమావేశంలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావు పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు గౌతం రావు, వీరేందర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గీత రెడ్డి ,ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్, రాష్ట్ర కోశాధికారి వాసుదేవ రావు ,రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షుడు కాంతి కిరణ్, రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడు కుండె గణేష్, రాష్ట్ర అధికార ప్రతినిధులు తాడూరి శ్రీనివాస్ , శ్రీ



రాహుల్ , శ్రీనివాస్,ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కేసముద్రం మున్సిపాలిటీ ప్రజలకు అవస్థలు తప్పవా

**బిఆర్ఎస్ నాయకులు కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్**



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, ఏప్రిల్. 07, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ ప్రజలకు అవస్థలు తప్పడం లేదని కేసముద్రం మండల బిఆర్ఎస్ నాయకులు కన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడారు.. కేసముద్రం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పాలకవర్గం, అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని,వెంటనే వాటిని పరిష్కరించాలని తెలిపారు. పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, దీంతో దోమలు విపరీతంగా పెరిగి స్వైర విహారం చేయడంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా చనిపోతే శవాన్ని పెట్టడానికి ఫ్రీజర్ లేదని, శవాన్ని మోసుకెళ్ళడానికి వైకుంఠ రథం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ఫ్రీజర్ నిరుపేదలకు భారంగా మారుతుందని, ఒక్కో శవానికి మూడు వేలకు పైపడే వసూలు చేస్తున్నారని, నిరుపేదలు ఇవ్వగలరా అని ఆవేదన వ్యక్తం చేశారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా బడ్జెట్లో కోట్ల రూపాయలను కేటాయిస్తారు కానీ పనిలో మాత్రం రూపాయి కూడా ఖర్చు పెట్టారా అని ప్రశ్నించారు.ఇకనైనా పాలకవర్గం బాధ్యతయుతంగా పనిచేసి మున్సిపాలిటీ కేంద్రంలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# గ్రామాల సమగ్ర అభివృద్దే లక్ష్యం



- అల్లిపురం గ్రామ అభివృద్ధికి రూ.48 లక్షలు నిధులు మంజూరు
- రోడ్లు, డ్రైనేజీలు, స్మశాన వాటిక మౌలిక సదుపాయాల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 7,తరంగాలు** : రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు .గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోని అల్లిపురం గ్రామంలో అభివృద్ధి పనులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో భాగంగా స్మశాన వాటికకు మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.18 లక్షల నిధులతో చేపట్టనున్న పనులకు మరియు గ్రామంలోని పలు కాలనీల్లో సుమారు రూ.30 లక్షల నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, స్మశాన వాటికలు వంటి మౌలిక సదుపాయాలు ప్రజల రోజువారీ జీవన విధానానికి ఎంతో కీలకమని, అందుకే ఈ పనులను ప్రాధాన్యతగా చేపడుతున్నామని చెప్పారు.అల్లిపురం గ్రామంలో స్మశాన వాటిక వద్ద సరైన సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యను పరిష్కరించేందుకు రూ.18 లక్షలతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నామని తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతాయని చెప్పారు. అదే విధంగా గ్రామంలో పలు ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతినడం, డ్రైనేజీల కొరత కారణంగా వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని రూ.30 లక్షల నిధులతో రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన ప్రతి పనిని దశలవారీగా చేపట్టి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. ప్రజలు సూచించే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేస్తేనే సమగ్ర పురోగతి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హెచ్ఆర్సీ వద్ద మహిళ ఆత్మహత్యాయత్నం

- గాంధీనగర్ పోలీసుల వేధింపులే కారణమంటూ నిరసన
- నాంపల్లి మానవ హక్కుల కమిషన్ కార్యాలయం వద్ద కలకలం
- కవాడిగూడకు చెందిన శ్రావణి పెట్రోల్ పోసుకుని ఆవేదన
- సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన పోలీసులు



**హైదరాబాద్, ఏప్రిల్ 07 ৭ తరంగాలు (ప్రతినిధి)**: నగరంలోని నాంపల్లిలో ఉన్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయం వద్ద మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. కవాడిగూడ ప్రాంతానికి చెందిన శ్రావణి అనే మహిళ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్‌ను తీసి ఒంటిపై పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గాంధీనగర్ పోలీసులు తనను తీవ్రంగా వేధిస్తున్నారని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగడం లేదనే ఆవేదనతో ఆమె ఈ విపరీత నిర్ణయం తీసుకుంది. ఒక్కసారిగా ఆమె పెట్రోల్ పోసుకోవడంతో అక్కడున్న ఇతర బాధితులు మరియు సామాన్య ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు తన పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారని, తన గోడును ఎవరూ వినడం లేదని ఆమె పెద్దగా కేకలు వేస్తూ నిరసన వ్యక్తం చేసింది.శ్రావణి ఆత్మహత్యాయత్నాన్ని గమనించిన హెచ్ఆర్సీ భద్రతా విధుల్లో ఉన్న పోలీసులు తక్షణమే స్పందించారు. ఆమె నిప్పు అంటించుకోకముందే అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, ఆమె చేతిలోని పెట్రోల్ బాటిల్‌ను లాక్కున్నారు. అనంతరం ఆమెపై నీళ్లు పోసి ఎటువంటి ప్రమాదం జరగకుండా కాపాడారు. గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తనపై జరుగుతున్న అన్యాయాన్ని వివరించినా అధికారులు పట్టించుకోవడం లేదని, పైగా తననే ఇబ్బందులకు గురిచేస్తున్నారని శ్రావణి పోలీసుల వద్ద వాపోయింది. న్యాయం కోసం కమిషన్ కార్యాలయానికి వస్తే ఇక్కడ కూడా జాప్యం జరుగుతోందని, అందుకే ప్రాణత్యాగం చేయాలనుకున్నట్లు ఆమె వివరించింది. పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. ఈ ఘటనతో నాంపల్లి ప్రాంతంలో కాసేపు రాకపోకలు నిలిచిపోయి గందరగోళం ఏర్పడింది. సమాచారం అందుకున్న ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు అక్కడికి చేరుకుని శ్రావణిని విచారించారు. గత కొంతకాలంగా గాంధీనగర్ పోలీసులు ఒక సివిల్ వివాదంలో తలదూర్చి తనను, తన కుటుంబ సభ్యులను స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారని ఆమె ఆరోపించింది. పోలీసుల వేధింపుల వల్ల మానసిక క్షోభకు గురవుతున్నానని, తన ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తున్నారని ఆమె కన్నీటిపర్యంతమైంది. పోలీసులు బాధితురాలిని అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమె చేసిన ఆరోపణలపై లోతైన దర్యాప్తు జరిపిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.బాధితురాలు శ్రావణికి పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గాంధీనగర్ పోలీసుల వ్యవహారశైలిపై శాఖాపరమైన విచారణకు ఆదేశించే అవకాశం ఉందని సమాచారం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉన్న కార్యాలయాల వద్ద ఇలాంటి ఘటనలు జరగడం పట్ల మానవ హక్కుల కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు బాధితుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వేధింపులకు పాల్పడితే ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుతాయని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతానికి శ్రావణి పరిస్థితి నిలకడగానే ఉందని, ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఉన్నతాధికారులు తదుపరి చర్యలు తీసుకోనున్నారు. రాబోయే రోజుల్లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కమిషన్ వద్ద భద్రతను మరింత కఠినతరం చేశారు.

## ఆన్లైన్ ఆడిటింగ్‌లో తెలంగాణ దేశానికే ఆదర్శం

- వరుసగా మూడుసార్లు జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధన
- తెలంగాణ మోడల్‌ను అధ్యయనం చేస్తున్న గుజరాత్ అధికారుల బృందం
- పారదర్శక పాలనకు నిదర్శనమన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఏప్రిల్ 07 ৭తరంగాలు (ప్రతినిధి)**: తెలంగాణ రాష్ట్ర ఆడిట్ శాఖ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలవడం పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గర్వం వ్యక్తం చేశారు. ఆన్లైన్ ఆడిటింగ్‌లో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ, వరుసగా మూడుసార్లు జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించడం తెలంగాణ ప్రభుత్వ పారదర్శకతకు మరియు సమర్థవంతమైన పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రజాధనం సద్వినియోగం కావడంలో ఆడిట్ శాఖ పోషిస్తున్న పాత్రను ఆయన కొనియాడారు. మంగళవారం సచివాలయంలో ఆడిట్ శాఖ పనితీరుపై జరిగిన సమీక్షలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆడిటింగ్ విధానాలను మరియు ఇక్కడి ఆన్లైన్ వ్యవస్థను అధ్యయనం చేసేందుకు గుజరాత్ రాష్ట్ర ఆడిట్ శాఖ ఉన్నతాధికారుల బృందం నేడు సచివాలయంలో భట్టి విక్రమార్కను కలిసింది. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న వినూత్న పద్ధతులు దేశానికే ఆదర్శంగా నిలవడం శుభపరిణామమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవడం మన పాలనా సామర్థ్యానికి దక్కిన గౌరవమని ఆయన అభివర్ణించారు. గుజరాత్ అధికారుల బృందానికి మన ఆడిటింగ్ విధానాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్లైన్ ఆడిటింగ్ విధానం వల్ల జవాబుదారీతనం పెరిగిందని, నిధుల వినియోగంలో అక్రమాలకు తావులేకుండా పోయిందని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. క్షేత్రస్థాయిలో ఈ విధానం ఎలా పని చేస్తోందనే అంశాన్ని పరిశీలించేందుకు వచ్చే ఇతర రాష్ట్రాల బృందాలకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సాంకేతికతను జోడించి పాలనను ప్రజలకు మరింత దగ్గర చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఆడిట్ శాఖ సాధించిన ఈ ఘనతలో భాగస్వాములైన అధికారులను మరియు సిబ్బందిని ఆయన అభినందించారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరించడంలో ఆడిట్ శాఖ కీలకమని, మరింత పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని భట్టి విక్రమార్క సూచించారు. జాతీయ స్థాయిలో లభిస్తున్న గుర్తింపు బాధ్యతను మరింత పెంచిందని, ఇదే ఉత్సాహంతో పని చేయాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చి, ఆడిటింగ్ ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేస్తామని వెల్లడించారు. తెలంగాణ ఆడిట్ మోడల్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మరియు ఆడిట్ శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు

# కేరళలో మూగబోయిన మైకులు

- ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార హోరు

9న పోలింగ్‌కు సర్వం సిద్ధం

- మూడు వారాల రాజకీయ యజ్ఞానికి తెర..
- ఎల్డీఎఫ్, యూడీఎఫ్, ఎన్డీఏ కూటముల మధ్య హోరాహోరీ పోరు
- వరుసగా మూడోసారి విజయంపై పినరయి విజయన్ ధీమా..
- మార్పు కోరుతున్న ప్రియాంక గాంధీ



**తిరువనంతపురం, ఏప్రిల్ 07 (తరంగాలు ప్రతినిధి)**: కేరళ రాష్ట్రంలో గత మూడు వారాలుగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వం మంగళవారం సాయంత్రంతో ముగిసింది. సాయంత్రం 6 గంటలకు మైకులు మూగబోవడంతో రాజకీయ పార్టీల హోరాహోరీ ప్రచారానికి తెరపడింది. ప్రచారానికి చివరి రోజైన నేడు కేరళ వీధులన్నీ పండుగ వాతావరణాన్ని తలపించాయి. ప్రధాన పార్టీలైన ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మరియు ఎన్డీఏ కూటములకు చెందిన అభ్యర్థులు, వేలాది మంది కార్యకర్తలు భారీ రోడ్ షోలు, ఊరేగింపులు మరియు డప్పు చప్పుళ్లతో రాష్ట్రవ్యాప్తంగా సందడి చేశారు. ప్రచారం ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి ఈ నెల 9న జరగనున్న పోలింగ్‌పై పడింది. అభ్యర్థులు ఇక ఇంటింటి ప్రచారంపై దృష్టి సారించనున్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోని సుమారు 2.71 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ కూటమి ఈసారి చారిత్రక విజయాన్ని నమోదు చేయాలని పట్టుదలతో ఉంది. కేరళ రాజకీయ చరిత్రలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి అపూర్వమైన రికార్డు సృష్టించాలని విజయన్ భావిస్తున్నారు. తాము చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు తమను మళ్ళీ గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, అధికార వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని భావిస్తున్న కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి, ఈసారి అధికారాన్ని చేజిక్కించుకుంటామని ఘంటాపథంగా చెబుతోంది.వయనాడ్ సహా పలు ప్రాంతాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ, కేరళలో మార్పు తథ్యమని పేర్కొన్నారు. ఎల్డీఎఫ్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత యూడీఎఫ్‌కు అనుకూలంగా మారుతుందని, తాము సునాయాసంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. నిరుద్యోగం, అవినీతి అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్లింది. అదే సమయంలో, భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి కూడా ఈసారి కేరళలో తన ఉనికిని బలంగా చాటాలని ప్రయత్నిస్తోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారాస్త్రాలుగా చేసుకుని ఓటర్లను ఆకట్టుకునేందుకు బీజేపీ అగ్రనేతలు రంగంలోకి దిగారు. ఎన్నికల కమిషన్ పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు భద్రతా దళాలను మోహరించారు. మంగళవారం సాయంత్రం నుంచే మద్యం విక్రయాలపై నిషేధం విధించడంతో పాటు, ఇతర రాష్ట్రాల సరిహద్దుల్లో నిఘాను కట్టుదిట్టం చేశారు. 9వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్ సాయంత్రం వరకు కొనసాగనుంది. ఈసారి రికార్డు స్థాయిలో పోలింగ్ శాతం నమోదవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కేరళ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించడమే కాకుండా, జాతీయ రాజకీయాల్లోనూ కీలక ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రజలు ఎవరి వైపు మొగ్గు చూపుతారో తెలియాలంటే ఫలితాల వరకు వేచి చూడాల్సిందే. కేరళ అసెంబ్లీ ఎన్నికల పోరులో త్రిముఖ పోటీ నెలకొన్నప్పటికీ, ప్రధానంగా ఎల్డీఎఫ్ మరియు యూడీఎఫ్ మధ్యే అసలైన సమరం సాగుతోంది. పినరయి విజయన్ తన పట్టును నిలబెట్టుకుంటారా లేక కాంగ్రెస్ పుంజుకుంటుందా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రచారంలో భాగంగా నాయకులు చేసిన విమర్శలు, ప్రతి విమర్శలు ఓటర్ల మనస్సును ఎంతవరకు గెలుచుకున్నాయో 9వ తేదీన తేలనుంది. శాంతియుత పోలింగ్ కోసం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కేరళ వ్యాప్తంగా ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకోవడంతో, ప్రజల తీర్పు ఎలా ఉంటుందనే ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది. ఈ ఎన్నికలు కేరళలో సరికొత్త రాజకీయ శకానికి నాంది పలుకుతాయా అన్నది వేచి చూడాలి.



# చట్టాల కవచం ఉన్నా మారని స్థితి

- మహిళల భద్రతకు సామాజిక బాధ్యతే అసలైన రక్షణ
- కఠినతరమైన కొత్త చట్టాలు, తెలంగాణ 'స్టాండ్ విత్ హర్' ప్రచారం
- అమలులో లోపాలు - సామాజిక మార్పు అవసరం



డెస్క్, ఏప్రిల్ 07 ((తరంగాలు ప్రతినిధి): భారతదేశంలో మహిళల భద్రత అనేది నేటికీ ఒక సవాలుగానే మిగిలిపోయింది. ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత వంటి ఆధునిక చట్టాల ద్వారా అత్యాచారం, గ్యాంగ్ రేప్ మరియు మైనర్లపై జరిగే నేరాలకు కఠినమైన శిక్షలు, జీవిత ఖైదు వంటి నిబంధనలను తీసుకువచ్చినప్పటికీ, నేరాలు పూర్తిగా అదుపులోకి రావడం లేదు. నిర్భయ ఘటన తర్వాత చట్టాల్లో భారీ మార్పులు వచ్చినప్పటికీ, న్యాయ ప్రక్రియలో జరుగుతున్న జాప్యం మరియు నేరస్తులలో భయం లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కేవలం కాగితాల మీద ఉన్న చట్టాలు చాలవని, అవి క్షేత్రస్థాయిలో వేగంగా అమలు కావాల్సిన అవసరం ఉందని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తాజా గణాంకాల ప్రకారం, మహిళలపై వేధింపులు మరియు గృహ హింస కేసులు ఏటా పెరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా డిజిటల్ యుగంలో సైబర్ వేధింపులు ఒక కొత్త సవాలుగా మారాయి. సోషల్ మీడియా ద్వారా మహిళలను లక్ష్యంగా చేసుకోవడం, వేధించడం వంటి ఘటనలు పెరిగిపోతున్నాయి. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం 'మిషన్ శక్తి' వంటి పథకాలను మరియు 181 హెల్ప్‌లైన్ నంబర్‌లను బలోపేతం చేసినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో వీటిపై అవగాహన ఇంకా తక్కువగానే ఉంది. కేవలం చట్టం తన పని తాను చేసుకుపోతుందనే నమ్మకం మహిళల్లో కలిగినప్పుడే వారు ఫిర్యాదు చేయడానికి ధైర్యంగా ముందుకు రాగలరు.

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల 'స్టాండ్ విత్ హర్' అనే వినూత్న ప్రచారాన్ని ప్రారంభించింది. ఇది కేవలం మహిళల బాధ్యత మాత్రమే కాదు, సమాజం మొత్తం మహిళల భద్రతకు బాధ్యత వహించాలనే సందేశాన్ని ఇస్తోంది. వేధింపులు జరిగినప్పుడు మౌనంగా ఉండకుండా, పక్కనున్న వారు స్పందించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అలాగే, హైదరాబాద్ వంటి నగరాల్లో మహిళా డ్రైవర్లను ప్రోత్సహించడం ద్వారా రవాణా వ్యవస్థలో భద్రతను పెంచేందుకు 'ఉమెన్ లెడ్ మొబిలిటీ' వంటి పైలట్ ప్రాజెక్టులను చేపట్టారు. ఇటువంటి చర్యలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నాయి.సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో కూడా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. 'సేఫ్ సిటీ ప్రాజెక్ట్' కింద ప్రధాన నగరాల్లో వేలాది ఏఐ ఆధారిత సిసి కెమెరాలు, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్స్ ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్లలో కూడా మహిళా హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి, బాధితులకు స్నేహపూర్వక వాతావరణం కల్పించే ప్రయత్నం జరుగుతోంది. అయితే, పోలీస్ వ్యవస్థలో ఇప్పటికీ పితృస్వామ్య ధోరణులు ఉన్నాయని, బాధితులను నిందించే ధోరణి మారాలని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. వ్యవస్థలో మార్పు రావాలంటే అధికారులకు నిరంతరం జెండర్ సెన్సిటైజేషన్ శిక్షణ ఇవ్వడం తప్పనిసరి. ముగింపుగా చూస్తే, మహిళల భద్రత అనేది కేవలం పోలీస్ లేదా ప్రభుత్వ బాధ్యత కాదు. ఇది ప్రతి ఇల్లు, ప్రతి పాఠశాల నుండి ప్రారంభం కావాల్సిన మార్పు. లింగ సమానత్వం గురించి చిన్నప్పటి నుండే పిల్లలకు బోధించాలి. పని ప్రదేశాల్లో మరియు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌లో భద్రతా ప్రమాణాలు పెరగాలి. చట్టాల అమలులో వేగం, సాంకేతికత తోడు, మరియు సమాజం యొక్క సానుకూల దృక్పథం కలిసినప్పుడే మహిళలకు నిజమైన భద్రత కలుగుతుంది. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, వేధింపులపై గొంతు ఎత్తినప్పుడే హింస లేని సమాజాన్ని నిర్మించుకోగలం.





# వరుస లాభాలకు బ్రేక్..

## నష్టాల్లో దేశీయ సూచీలు..

గత మూడు ట్రేడింగ్ సెషన్లలో లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ. 8 వేల కోట్లకు పైగా విలువైన షేర్లు అమ్మేశారు. అలాగే హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ పశ్చిమాసియా యుద్ధం ఏ క్షణాన ఏ మలుపు తీసుకుంటుందోననే ఆందోళన నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తమయ్యారు. ఈ ఆందోళన కారణంగా అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి జగన్ రెడ్డి.. జీరో రెడ్డిగా మిగలడం ఖాయం: ఎంపీ కేశినేని శివనాగత సెషన్ ముగింపు (74,106)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 400 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరో 500 పాయింట్లు కోల్పోయింది. ఆ తర్వాత కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:50 గంటల సమయంలో సెన్సెక్స్ 354 పాయింట్ల నష్టంతో 73,752 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా నష్టాల బాటలోనే సాగుతోంది. ప్రస్తుతం 72 పాయింట్ల నష్టంతో 22,895 వద్ద కదలాడుతోంది సెన్సెక్స్, నిఫ్టీలో వేదాంత, హిందోల్కా, ప్రెస్టేజ్ ఎస్టేట్, విప్రో, ఎంఫసిస్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి (ఒష్ఘుతీవ ఝతీనెవ్ అవఙం). జుబిలెంట్ ఫుడ్స్, ఫోర్స్ మోటార్స్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 266 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 563 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.93గా ఉంది.

# ఈ నైపుణ్యం మీలో ఉంటే..

## ఏఐతో కాదు ఎట్టి పరిస్థితుల్లో ఉద్యోగం పోదు



జనాభా పెరుగుదల రోజురోజుకు పెరుగుతుంది. అందుకు తగ్గట్లుగా మౌలిక సదుపాయాలు ఉండడం లేదు. ఇక ఉద్యోగాల సంగతికొస్తే సరే సరి. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ అనేది దాదాపుగా తగ్గిపోయింది. ప్రైవేట్ ఉద్యోగాలు ఉన్నా.. వాటికి పోటీ భారీగా ఉంటుంది. దేశంలో ప్రముఖ ఐటీ కంపెనీలు సైతం తమ ఉద్యోగులను లే ఆఫ్‌ల పేరుతో బలవంతంగా ఇంటికి పంపుతున్నాయి. ఇక కృత్రిమ మేధ (ఏఐ) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చేస్తోంది. దీని వల్ల వైట్ కాలర్ ఉద్యోగాలకు తీవ్ర ముప్పు ఏర్పడనుందంటూ ఒక విధమైన భయాందోళన ప్రపంచవ్యాప్తంగా 90 శాతం మంది ప్రజలను చుట్టేస్తోంది అలాంటి వేళ.. బెంగళూరుకు చెందిన ఒక వ్యక్తి ఆసక్తికర చర్చకు తెర తీశాడు. తన ఇంట్లో వడ్రంగి (కార్పెంటర్) కేవలం గంట పని చేసి రూ.900 సంపాదించాడని చెప్పారు. ఈ తరహా నైపుణ్యమైన వృత్తికి ఏఐతో ఎటువంటి ముప్పు ఉండబోదని స్పష్టం చేశాడు. రాబోయే తరం.. ఈ తరహా నైపుణ్యాన్ని పొందితే అత్యంత నమ్మకమైన కెరీర్‌కు బాటలు వేస్తోందని విశ్వాసం వ్యక్తం చేశారు. జస్ట్ గొడకు కొన్ని అరలు బిగించి.. రెండు పెయింటింగ్‌లు తగిలించే పనికి రూ.900 తీసుకున్నాడని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు. అది కూడా కేవలం 45 నిమిషాల్లోనే ఈ పని ప్రారంభించి.. పూర్తి చేశారని వివరించారు. దీనిని బట్టి చూస్తే శారీరక శ్రమతో కూడిన ఉద్యోగాలకే భవిష్యత్తు ఉందన్నారు. కాలం చెల్లిన డిగ్రీల కంటే యువత.. నైపుణ్య ఆధారిత శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. అలా అయితే వాటికి ఏఐ నుంచి ఎలాంటి ముప్పు వాటిల్లదని చెప్పుకొచ్చారు.

ముంబైలో సైతం..

గత నెలలో ముంబైకి చెందిన ప్లంబర్ ఏడాదికి రూ. 18 లక్షలు సంపాదిస్తున్నట్లు వెల్లడించారు. మీరా రోడ్డు, బోరివాలి, కాండివాలి టౌన్‌షిప్ సొసైటీలలో ప్లంబర్‌గా పని చేసి ఈ మొత్తాన్ని సంపాదిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా.. అతనికి ఖరీదైన కారుతోపాటు సొంతిల్లు సైతం ఉన్నాయని వివరించాడు. ఇటీవల వ్యవసాయ భూమిని కూడా కొనుగోలు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఈ విషయాన్ని బెంగళూరుకు చెందిన వ్యక్తి గుర్తు చేశారు.ఎటువంటి ముప్పు ఉండదని నెటిజన్లు కామెంట్ల రూపంలో అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# రాత్రి పూట ఈ సూచనలు పాటిస్తే..
# మీ చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది



ఆరోగ్యంగా, కాంతివంతంగా కనిపించే చర్మం కోసం కేవలం పగటి సమయంలో వాడే స్కిన్‌కేర్ ఉత్పత్తులు మాత్రమే కాదు, రాత్రి చేసే సంరక్షణ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. నిద్రపోతున్న సమయంలో చర్మం సహజంగానే రిపేర్, రీజనరేషన్ ప్రక్రియలోకి వెళు ంది. అందుకే ఆ సమయంలో సరైన సంరక్షణ ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే మంచి ఫలితాల కోసం 10 స్టెప్స్ ఉన్న క్లిష్టమైన రొటీన్ అవసరం లేదు. సరళమైన, నిరంతరంగా పాటించే రాత్రి రొటీన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. క్లీన్ చేయడం, ట్రీట్ చేయడం, మాయిశ్చరైజ్ చేయడం ద్వారా చర్మానికి అవసరమైన ప్రాథమిక సంరక్షణ అందుతుందని చర్మ వైద్యులు సూచిస్తున్నారు.


**రాత్రిపూట క్లీన్సింగ్ ముఖ్యం..**

మొదటి స్టెప్ క్లీన్సింగ్. రోజంతా పేరుకున్న మేకప్, సన్‌స్క్రీన్, దుమ్ము, కాలుష్యాన్ని తొలగించడం అత్యవసరం. దీనికి డబుల్ క్లీన్సింగ్ విధానం ఉపయోగపడుతుంది. ముందుగా ఆయిల్-బేస్డ్ క్లీన్సర్ లేదా బామ్‌తో మేకప్, సన్‌స్క్రీన్‌ను కరిగించి, తర్వాత మైల్డ్ వాటర్-బేస్డ్ క్లీన్సర్‌తో మిగిలిన మలినాలను తొలగించాలి. రాత్రి క్లీన్సింగ్ ఉదయానికంటే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. రెండో స్టెప్ ట్రీట్. చర్మ సమస్యలను దృష్టిలో ఉంచుకుని రోజుకు ఒక యాక్టివ్ ఇంగ్రిడియెంట్‌ను మాత్రమే వాడాలి. రెటినాయిడ్, ఌూనా లేదా హయాలురోనిక్ యాుడ్‌లలో ఏదో ఒకదాన్ని ఎంపిక చేసుకుని వాడటం మంచిది. ఇవన్నీ ఒకేసారి వాడకూడదు. చర్మ రక్షణను దృష్టిలో ఉంచుకుని మార్పులు చేస్తూ వాడాలి.

**మాయిశ్చరైజర్ వాడాలి..**

మూడో స్టెప్ మాయిశ్చరైజర్. చివరగా మంచి మాయిశ్చరైజర్‌తో చర్మాన్ని సీల్ చేయాలి. సెరమైడ్స్, పాంతెనాల్ లేదా స్క్వాలీన్ వంటి పదార్థాలు ఉన్న క్రీమ్ ఉపయోగించడం మంచిది. ఇది చర్మాన్ని తేమగా ఉంచడమే కాకుండా, స్కిన్ బ్యారియర్‌ను రిపేర్ చేసి, నీటి ఆవిరీభవనాన్ని తగ్గిస్తుంది. ముఖం, మెడపై సరిపడా మోతాదులో రాత్రి క్రీమ్ రాయడం వల్ల ఉదయం నిద్రలేచినప్పుడు చర్మం మెత్తగా, హైడ్రేటెడ్‌గా కనిపిస్తుంది. ఈ మూడు సులభమైన స్టెప్స్‌ను క్రమంగా పాటిస్తే, చర్మం సహజంగా రాత్రి జరిగే రిపేర్ ప్రక్రియకు మద్దతు లభిస్తుంది. మీరు ఇచ్చే సంరక్షణకు అనుగుణంగా ఫలితాలు కూడా స్పష్టంగా కనిపిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# ఫైబర్ అధికంగా లభించే ధాన్యాలు ఇవే..



ఆహారంలో ఉండే ఫైబర్ శరీరానికి ఎంతో అవసరమైన పోషక పదార్థం. పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు, పప్పుధాన్యాల్లో ఇది సమృద్ధిగా లభిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపరచడం, వ్యర్థాల తొలగింపు, రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ, కొలెస్ట్రాల్ తగ్గించడం, ఎక్కువసేపు తృప్తిగా ఉంచడం వంటి అనేక ప్రయోజనాలు ఫైబర్ వల్ల లభిస్తాయి. అయితే ఫైబర్‌ను చాలా మంది తక్కువగా అంచనా వేస్తారని నిపుణులు చెబుతున్నారు. ధాన్యాలను ఫైబర్ పరిమాణం ఆధారంగా ర్యాంక్ చేస్తూ సరైన ఆహార ఎంపికలు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఫైబర్ పరంగా ధాన్యాలు ఏయే స్థానాల్లో ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**బల్గర్, స్టీల్-కట్ ఓట్స్, పర్ల్ బార్లీ..**

ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారాల్లో మొదటి స్థానంలో బల్గర్ ఉంది. ఇది అధిక ఫైబర్ కలిగిన సంపూర్ణ ధాన్యం. జీర్ణక్రియకు సహాయపడటంతో పాటు, జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. తక్కువ క్యాలరీలతో ఎక్కువసేపు తృప్తిగా ఉంచి బరువు నియంత్రణకు దోహదపడుతుంది. సాధారణంగా ఉడికించి తింటారు, అయితే వేయించడం, బేక్ చేయడం లేదా రోస్ట్ చేయడం కూడా చేస్తారు. రెండో స్థానంలో స్టీల్-కట్ ఓట్స్ ఉన్నాయి. వీటిని ఐరిష్ ఓట్స్ అని కూడా అంటారు. ఇవి ఫైబర్, స్టార్చ్ అధికంగా ఉండటంతో బరువు తగ్గేందుకు అనుకూలం. వీటిని వండడానికి 15-20 నిమిషాలు పడుతుంది. పాయసం వంటి వంటకాలకు ఎక్కువగా ఉపయోగిస్తారు. అలాగే మూడో స్థానంలో పర్ల్ బార్లీ ఉంది. ఇది బార్లీ గింజలపై ఉన్న బయటి పొరను తొలగించిన రూపం. సూపులు, స్ట్యూలు, రిసొట్టో వంటి వంటల్లో దీన్ని ఉపయోగిస్తారు. దీని టెక్స్చర్ మృదువుగా ఉండటంతోపాటు ద్రవాలను గట్టిపరిచే గుణం ఉంది.

. ఆ తరువాత స్థానంలో వైల్డ్ రైస్ ఉంది. ఇది వాస్తవానికి ఒక గడ్డి విత్తనం. సాధారణ తెల్ల బియ్యంతో పోలిస్తే అధిక ఫైబర్, ప్రోటీన్ కలిగి ఉండటంతో పోషకంగా మెరుగైన ఎంపికగా పరిగణిస్తారు. బ్రౌన్ రైస్ కూడా మంచి ఫైబర్ ఉన్న సంపూర్ణ ధాన్యం. ఇది బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం, రక్త చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం తగ్గించడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది. అలాగే పారా బాయిల్డ్ రైస్ అనేది ప్రాసెసింగ్‌కు ముందు గింజను కొంతవరకు మరిగించడం ద్వారా తయారు చేసే బియ్యం. ఈ ప్రక్రియ వల్ల దాని పోషక విలువలు కొంత మెరుగవుతాయి.

వైట్ రైస్. ఇక అన్నింటికంటే చివరగా వైట్ రైస్ ఉంది. జాస్మిన్, బాస్మతి వంటి తెల్ల బియ్యాలు ఫైబర్ పరంగా తక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్ తీసుకునే పరిమాణాన్ని ఒక్కసారిగా పెంచకుండా క్రమంగా పెంచాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి వారం సుమారు 5 గ్రాముల చొప్పున పెంచడం, తగినంత నీరు తాగడం

, భోజనం తరువాత తేలికపాటి శారీరక కదలికలు చేయడం అవసరమని చెప్పారు. ఫైబర్ కేవలం జీర్ణక్రియకే కాదు, మొత్తం మెటబాలిజం ఆరోగ్యానికి మద్దతు ఇస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.



ప్రకృతి ప్రసాదాలైన పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో ఏ పండు ప్రత్యేకత దానిదే. దేని ప్రయోజనాలు దానివే. అదేవిధంగా అంజీర పండ్ల

అంజీరా పండ్లు తింటే ఆ సమస్యలకు చక్కటి పరిష్కారం లభిస్తుంది తెలుసా..? ప్రకృతి ప్రసాదాలైన పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో ఏ పండు ప్రత్యేకత దానిదే. దేని ప్రయోజనాలు దానివే. అదేవిధంగా అంజీర పండ్ల (ఌాఅయివవతీు టతీబఙం) ప్రత్యేకత అంజీర పండ్లకే ఉన్నది. అంజీర పండ్లు లేదా అత్తి పండ్లను ప్రతిరోజూ తినడంవల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.

ప్రత్యేకత అంజీర పండ్లకే ఉన్నది. అంజీర పండ్లు లేదా అత్తి పండ్లను ప్రతిరోజూ తినడంవల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎండిన అత్తి పండ్లను నానబెట్టి తినాలని వైద్యులు సిఫారసు చేస్తున్నారు. ఇలా తినడంవల్ల రక్తం ఉత్పత్తి పెరిగి, బలహీనత తొలగిపోతుందని చెబుతున్నారు. అంజీరా పండ్లతో ఇంకా ఎలాంటి లాభాలు ఉన్నాయో తెలుసుకుందాం..

మలబద్ధకం సమస్యతో చాలామంది ఇబ్బంది పడుతుంటారు. సాధ్యమైనంత త్వరగా ఈ సమస్య తగ్గాలంటే రోజూ నానబెట్టిన అత్తిపండ్లను తినాలి. అత్తి పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రీ బయోటిక్‌లా పనిచేస్తుంది. రోజూ అంజీరా తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మల విసర్జన సులభమవుతుంది.

అంజీర పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. చర్మ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్‌లు సి, ఇ, ఎ కూడా దీనిలో ఉన్నాయి. అందేరూ అంజీర పండ్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. దీనివల్ల చర్మం యవ్వనంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది.

ఎముకలను పరిపుష్టం చేయడానికి కూడా అంజీర పండ్లు తోడ్పడుతాయి. నానబెట్టిన అత్తిపండ్లలో క్యాల్షియం, ఫాస్పరస్ ఎక్కువగా ఉండటంవల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి.

నానబెట్టిన అత్తి పండ్లను తినడంవల్ల శరీరంలో ఆక్సిడేషన్ ఒత్తిడి తగ్గుతుంది. డయాబెటిస్ ఉన్నవారు వీటిని కొద్ది మొత్తంలో తినవచ్చు. వీటివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా తగ్గుతాయి. అయితే వీటిలో ఉండే తీపి కారణంగా చాలామంది డయాబెటిస్ రోగులు వీటిని తినేందుకు భయపడతారు. కానీ రోజుకు ఒకట్రెండు తినడంవల్ల ఎలాంటి సమస్యా ఉండదని నిపుణులు చెబుతున్నారు.

స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉన్నవారు ప్రతిరోజు పాలలో నానబెట్టిన అంజీర పండ్లను తినడంవల్ల మేలు జరుగుతుంది. ఇలా చేయడంవల్ల వారిలో స్పెర్మ్ కౌంట్ పెరుగుతుంది. కాబట్టి స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండటంవల్ల సంతానలేమి సమస్యతో బాధపడుతున్న వారికి ఇది చక్కటి పరిష్కారంగా చెప్పవచ్చు.

సాధారణంగా చిన్న పిల్లలు, మహిళలు ఎక్కువగా రక్తహీనత సమస్యతో బాధపడుతుంటారు. అలాంటి వారు ప్రతిరోజు అంజీర పండ్లను తినడంవల్ల ప్రయోజనం ఉంటుంది. రక్తం ఉత్పత్తి పెరిగి రక్తహీనత సమస్య తగ్గుతుంది.

మహిళలు రుతుస్రావానికి ముందు, హార్మోన్‌ల మార్పుల సమయంలో అత్తిపండ్లను తినడం మంచిది. అదేవిధంగా మెనోపాజ్ దశలో అత్తిపండ్లు తినడంవల్ల అనేక రుతు సంబంధ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. కాబట్టి మెనోపాజ్ దశకు దగ్గరలో ఉన్నవాళ్లు అంజీర పండ్లను తినడం అలవాటు చేసుకోవాలి.